AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 190 | గురువారం 7, మార్చి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిన తర్వాత చర్యలు చేపడుతాం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు గత ఏడాది అక్టోబర్ 21వ తేదీన కుంగిపోయిందని.. ఈ విషయాలను ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీకి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు సచివాలయంలో నిపుణుల కమిటీకి కాళేశ్వరం ప్రాజెక్టు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... తాము కోరిన వెంటనే జలాశక్తి శాఖ కమిటీ వేసి పరిశీలనకు పంపినందుకు హర్షం వ్యక్తం చేశారు.

వార్త 2లో

# రైతులకు భరోసా

# రైతు నేస్తం



- రూ.97 కోట్లతో ప్రాజెక్టు అమలు
- మొదటి దశల్లో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాట్లు
- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే
- ప్రతి మంగళ, శుక్రవారం రైతు నేస్తం
- గ్రామాల నుంచే సలహాలు, సూచనలు తీసుకోవచ్చు
- రైతు నేస్తం ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

2లో

## తెలంగాణలో గ్రూపు-1, 2, 3 పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

తెలంగాణలోని నిరుద్యోగులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గ్రూప్స్ పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది. పరీక్షల తేదీలను టీఎస్‌పీఎస్‌సీ బుధవారం అధికారికంగా ప్రకటించింది. జూన్ 9న గ్రూపు-1 ప్రిలిమ్స్, అక్టోబర్ 21 నుంచి మెయిన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగష్టు 7, 8వ తేదీల్లో గ్రూపు-2, నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూపు-3 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.






# బీజేపీలోకి హరీశ్ రావు..

- రేవంత్‌రెడ్డిని ఎదుర్కొనే శక్తి కేసీఆర్‌కు లేదు
- ఎల్ఆర్ఎస్‌పై గైడ్ లైన్స్ ఇంకా పూర్తి కాలేదు
- రాహుల్ గాంధీ పోటీ చేస్తే మోదీ కంటే ఎక్కువ మెజార్టీ వస్తుంది'
- మంత్రి కోమటిరెడ్డి

2లో

పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్‌రావు బీజేపీ చేరుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోస్యం చెప్పారు. ఈ మేరకు హరీశ్ రావు బీజేపీ నేతలతో సంప్రదింపులలో ఉన్నారని అన్నారు.



## ఈనెల 12న తెలంగాణకు అమిత్ షా


వార్త 2లో



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేత కోనేరు కోనప్ప

వార్త 2లో

# 100 రోజుల పాలనలో ఏముంది..?



- ప్రజాపాలనలో పెన్నులు గన్నులయ్యాయి
- మా సమయంలో ఇలానే ఉండేదా..
- రేవంత్ ప్రజలనే కాదు కాంగ్రెస్‌ను మోసం చేస్తుండు
- మోదీని ఎందుకు పొగుడుతున్నాడు..
- ఇప్పటి వరకు రుణమాఫీ లేదు..
- ఆరు గ్యారంటీలు అమలయ్యేదెప్పుడు
- అప్పు కోసం ఢిల్లీ చుట్టు తిరుగుతున్నాడు..
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

2లో



## తల్లి స్థానం నుంచే కూతురు పోటీ..!

వార్త 2లో



## తొలి విడతలో సొంత స్థలం ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లు

వార్త 2లో

## తొలి అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ ను ప్రారంభించిన ప్రధానమంత్రి



కోల్‌కతా,అక్షిత ప్రతినిధి :

భారత్‌లో తొలిసారిగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులు పెట్టింది. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో నిర్మించిన తొలి అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అందులో ప్రయాణించారు. కోల్‌కతా ఈస్ట్ వెస్ట్ మెట్రో కారిడార్ కింద దాదాపు రూ.120 కోట్ల వ్యయంతో ఈ సొరంగ రైలు మార్గాన్ని హుగ్లీ నది దిగువన నిర్మించారు. కోల్‌కతా ఈస్ట్ వెస్ట్ మెట్రో మార్గం పొడవు మొత్తం 16.6 కిలోమీటర్లు కాగా.. 10.8 కి.మీ. భూగర్భంలో ఉంటుంది. ఇందులో హావ్‌డా మైదాన్ నుంచి ఎస్‌ప్లెనెడ్ స్టేషన్ల మధ్య 4.8 కి.మీ.ల మేర ఉన్న లైనులో భాగంగా 520 మీటర్ల పొడవైన అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. నదిలోని ఈ దూరాన్ని 45 సెకన్లలో దాటే మెట్రోరైలు కోల్‌కతా ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందిస్తుంది. సొరంగం అంతర్గత వ్యాసం 5.5 మీటర్లు కాగా, బాహ్య వ్యాసం 6.1 మీటర్లు. నదీగర్భానికి 16 మీటర్ల దిగువన, భూమి లోపలికి 32 మీటర్ల లోతులో దీన్ని నిర్మించారు. ప్రస్తుతం హావ్‌డా నుంచి సీల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే గరిష్ఠంగా 90 నిమిషాల సమయం పడుతోంది. అండర్‌వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది.



## ఉదయనిధి స్టాలిన్‌కు హైకోర్టులో ఊరట

వార్త 2లో

# బీజేపీలోకి హరీశ్ రావు..

**రేవంత్‌రెడ్డిని ఎదుర్కొనే శక్తి కేసీఆర్‌కు లేదు**

**ఎల్‌ఆర్ఎస్‌పై గైడ్ లైన్స్ ఇంకా పూర్తి కాలేదు**

**రాహుల్ గాంధీ పోటీ చేస్తే మోదీ కంటే ఎక్కువ మెజార్టీ వస్తుంది'**

**మంత్రి కోమటిరెడ్డి**

**భువనగిరి,అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్‌రావు బీజేపీ చేరుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోస్యం చెప్పారు. ఈ మేరకు హరీశ్ రావు బీజేపీ నేతలతో సంప్రదింపులలో ఉన్నారని అన్నారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. భువనగిరిలో మంత్రి కోమటిరెడ్డి నేడు మీడియాతో మాట్లాడుతూ..'బీఆర్ఎస్‌లో ప్రతిపక్ష నాయకుడి హోదా కేసీఆర్ తన కొడుకు కేటీఆర్‌కు ఇస్తే అల్లుడు హరీష్ పార్టీ నుంచి బయటకు వెళ్తాడు.. అలాగే, అల్లుడికి ఇస్తే కొడుకు బయటకు వెళ్లిపోతాడు. ఇందులో భాగంగానే హరీష్‌రావు బీజేపీ నేతలతో ఇప్పటికే సంప్రదింపులు చేస్తున్నాడని తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎదుర్కొనే శక్తి మాజీ సీఎం కేసీఆర్‌కు లేదు. అందుకే కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదు. మీలాగా ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే బీఆర్ఎస్‌లో మిగిలేది నలుగురే. ప్రధానమంత్రి రాష్ట్రానికి వస్తే ఆయనను కలిసి వినతి పత్రం ఇవ్వాలి. కానీ, కేసీఆర్ మాత్రం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కలిశాడని ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో ఎల్‌ఆర్ఎస్‌పై కోమటిరెడ్డి స్పందిస్తూ ఎల్‌ఆర్ఎస్‌పై గైడ్ లైన్స్ ఇంకా పూర్తి కాలేదు. అలాగే, తెలంగాణ నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తే మోదీ కంటే ఎక్కువ మెజార్టీ వస్తుంది' అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేత కోనేరు కోనప్ప

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ నేత, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బుధవారం మధ్యాహ్నం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. లోక్ సభ ఎన్నికలకు ముందు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీని వీడుతున్నారు. తాజాగా కోనేరు కోనప్ప సీఎం రేవంత్ రెడ్డిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. రానున్న లోక్ సభ ఎన్నికల కోసం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కోనేరు కోనప్ప పోటీ చేయగా, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేశారు. వీరిద్దరిపై బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీశ్ బాబు విజయం సాధించారు. తనపై పోటీ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో%ా% అదీ తనకు మాటమాత్రమైనా చెప్పకుండా పొత్తు పెట్టుకోవడం కోనేరు కోనప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన బీఆర్ఎస్‌ను వీడాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఇదే సమయంలో ఆయన సీఎంను కలవడం గమనార్హం. మరో వారం పది రోజుల్లో ఆయన కాంగ్రెస్ జెండా కప్పుకోనున్నారని అంటున్నారు.

# ఈనెల 12న తెలంగాణకు అమిత్ షా

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల కోలాహలం మొదలైంది. ఇప్పటికే ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కొన్ని నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను ప్రకటించాయి. మిగతా స్థానాల్లో అభ్యర్థుల ప్రకటనపై కసరత్తు చేస్తున్నాయి. మరోవైపు ప్రచారంలోనూ జోష్ పెంచాయి. ముఖ్యంగా బీజేపీ ప్రజాహిత యాత్ర, విజయ సంకల్ప యాత్రలతో ఎన్నికల బరిలోకి ముందుగానే దిగింది. ఈ యాత్రల్లో భాగంగా ఇప్పటికే జాతీయ నాయకులు రాష్ట్రంలో ప్రచారం కూడా నిర్వహించారు. ఇక తాజాగా కేంద్ర మంత్రి అమిత్ షా రాష్ట్రానికి రానున్నారు. ఈనెల 12వ తేదీన తెలంగాణకు రానున్న ఆయన బూత్ కమిటీ అధ్యక్షులు, ఆపై స్థాయి నేతలతో సమావేశం అవుతారు. ఈ సందర్భంగా రాష్ట్ర నేతలకు లోక్సభ ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తారు. 17 ఎంపీ సీట్లే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు సూచిస్తారు. ఇక ఇటీవలే ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ కూడా రాష్ట్రానికి వచ్చారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా వచ్చిన మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సభల్లో పాల్గొన్నారు.

# తొలి విడతలో సొంత స్థలం ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశాం. ఈ నెల 11న భద్రాచలం రాములోని సన్నిధిలో ఐదవ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించడానికి అవసరమైన కార్యచరణను ప్రారంభించిందన్నారు.బుధవారం సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడతగా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షిస్తారని చెప్పారు. తొలి విడతలో సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నామని, 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలని, హాలు, బెడ్ రూమ్ తో పాటు వంటగది, బాత్ రూమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మహిళల పేరుపైన ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తు లను పరిశీలించి ఆహార భద్రత కార్డు ఆధారంగా లబ్దిదారుల ఎంపిక చేస్తారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంభందించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు.

# తల్లి స్థానం నుంచే కూతురు పోటీ..! కేంద్ర మంత్రిపై పోటీకి రాహుల్ రెఢీ..!!

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. సోనియాగాంధీ రాయ్‌బరేలీ నియోకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే. ఈ నియోజకవర్గం నుంచి ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేయనున్నట్లు సమాచారం. ఇక రాహుల్ గాంధీ కూడా అమేథీ నుంచి బరిలో దిగనున్నారు. గత ఎన్నికల్లో అమేథీ నుంచి పోటీ చేసిన రాహుల్.. బీజేపీ నాయకురాలు స్మృతి ఇరానీ చేతిలో ఓటమి పాలయ్యారు. కేరళలోని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు రాహుల్. అయితే ఇప్పుడు కూడా రాహుల్ అమేథీతో పాటు వయనాడ్ నుంచి కూడా పోటీ చేయనున్నారు.ప్రియాంక గాంధీ పోటీ చేయబోతున్న రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి సోనియా ఐదు సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాయ్‌బరేలీ నుంచి ఇందిరా గాంధీ కూడా పోటీ చేసి గెలిచారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ప్రియాంక ఈ ఎన్నికల్లో పోటీ చేసి నానమ్మ, తల్లి విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తారా..? లేదా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. ప్రియాంక గాంధీ తొలిసారిగా ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారు. సోనియా ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే.

# రైతులకు భరోసా రైతు నేస్తం

**రూ.97 కోట్లతో ప్రాజెక్టు అమలు**

**మొదటి దశల్లో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాట్లు**

**వ్యవసాయాన్ని లాభాసాటిగా మార్చేందుకే**

**ప్రతి మంగళ, శుక్రవారం రైతు నేస్తం**

**గ్రామాల నుంచే సలహాలు, సూచనలు తీసుకోవచ్చు**

**రైతు నేస్తం ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి**




**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. 110 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు. రూ.97 కోట్లతో ప్రాజెక్టు అమలు చేస్తామన్నారు. మొదటి దశలో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. దీని కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 4.07 కోట్లు విడుదల చేసింది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు చేదోడు వాదోడుగా డిజిటల్ ఫ్లాట్ ఫారం ఉపయోగపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో క్షేత్రస్థాయిలో సమస్యలపై రైతులతో చర్చించి వాటికి పరిష్కారం దిశగా సూచనలు ఇస్తారన్నారు. గ్రామాల నుంచే రైతులు ఆన్ లైన్‌లో తమ పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలు అందుకోవచ్చన్నారు. తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవచ్చని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు, రైతులతో రైతు నేస్తం కార్యక్రమం అమలవుతుందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రైతులకు భరోసానిచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టిందని సీఎం తెలిపారు.

# 100 రోజుల పాలనలో ఏముంది..?

**ప్రజాపాలనలో పెన్నులు గన్నులయ్యాయి**



**మా సమయంలో ఇలానే ఉండేదా..**

**రేవంత్ ప్రజలనే కాదు కాంగ్రెస్‌ను మోసం చేస్తుండు**

**మోదీని ఎందుకు పొగుడుతున్నాడు..**

**ఇప్పటి వరకు రుణమాఫీ లేదు..**

**ఆరు గ్యారంటీలు అమలయ్యేదెప్పుడు**

**అప్పు కోసం ఢిల్లీ చుట్టు తిరుగుతున్నాడు..**

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**


వందరోజుల పాలన చూసి ఓటేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నాయని.. ఈ వంద రోజుల పాలనలో ఏముందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆయన బుధవారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో పెన్నులు గన్నులయ్యా యని.. తాము అధికారంలో ఉన్న సమయంలో ఉన్నప్పుడు పరిస్థితి ఇలా ఉండేదా? అంటూ ప్రశ్నించారు. జర్నలిస్టులు సచివాలయంలో అన్ని ఫ్లోర్లు స్వేచ్ఛగా తిరిగేవారని.. ప్రస్తుతం సచివాలయంలో విలేకరులకు ఎందుకు స్వేచ్ఛ లేదని హరీశ్‌రావు నిలదీశారు. నిధుల దుర్వినియోగమని చెప్పినవారు ఆరుగురిని పీఆర్వోలుగా ఎందుకు పెట్టుకున్నారన్నారు. సీఎం తమ వందరోజు పాలన చూసి ఓటేయాలంటున్నారని.. ఈ పాలనలో ఏముందని ప్రశ్నించారు. వైట్ పేపర్, బ్లాక్ పేపర్ అంటూ మోదీకి లవ్ లెటర్ రాశారని విమర్శలు గుప్పించారు. రేవంత్ ప్రజలనే కాదు.. కాంగ్రెస్‌ను కూడా మోసం చేస్తున్నారన్నారు. మళ్లీ ప్రధాని అవుతారన్నట్లు రేవంత్ మాట్లాడారని.. కాంగ్రెస్ గెలవదని రేవంత్ చెప్పకనే చెప్పారన్న హరీశ్‌రావు.. గుజరాత్ మోడల్ నిరంకుశమని రాహుల్ అన్న విషయాన్ని గుర్తు చేశారు. అయితే, రేవంత్ మాత్రం గుజరాత్ మోడల్ కావాలంటున్నారని.. గుజరాత్ మోడల్ ఫెయిల్ అంటూనే అదే మోడల్ కావాలంటున్నారని ఆరోపించారు.పది రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుందని.. అలాంటప్పుడు మోదీని ఎందుకు అంత పొగడడమని ప్రశ్నించారు. మూడు నెలల పాలనలో రేవంత్‌రెడ్డి అటు ప్రజలను.. ఇటు కాంగ్రెస్ పార్టీని సైతం మోసం చేస్తున్నార న్నారు. వంద రోజుల పాలనలో ఏం చేశారని ఓటువేయాలన్నారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి.. ఇప్పటి వరకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. కనీసం బడ్జెట్‌లోనూ రైతు రుణమాఫీ నిధుల కేటాయింపులు లేవన్నారు. రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ఇంత వరకు ఇవ్వలేదన్నారు. వచ్చే యాసంగికైనా రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే కరువొచ్చిందన్నారు. ట్యాంకర్ల ద్వారా వరిపంటకు నీళ్లుపోయాల్సిన దుస్థితి ఎదురైందన్నారు. తాము అధికారంలోకి వస్తే రూ.4వేల పింఛన్లు ఇస్తామన్నారని.. కనీసం రూ.2వేల పింఛన్‌ను నెలనెలా ఇవ్వడం లేదని.. ఒక నెల ఎగొట్టారని విమర్శించారు. ఆరు గ్యారంటీల్లో 13హామీలు ఉన్నాయని.. అవన్నీ అమలయ్యేది ఎప్పుడు? అని ప్రశ్నించారు. మహిళలను మహాలక్ష్మీలను చేస్తామన్నారని.. మరి ఏమైందని ప్రశ్నించారు. ఎల్‌ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని చెప్పి.. ఇప్పుడు రక్తంపిండి వసూలు చేస్తున్నారన్నారు. నిరుద్యోగులకు రూ.4వేలు ఇస్తామని ఊసెత్తడం లేదని.. ఆటో అన్నలకు రూ.12వేలు ఇస్తామని చెప్పారని.. ఎందరో ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ రూ.16వేలకోట్లు అప్పులు చేశారని.. ఇంకా అప్పు కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఫ్లోర్లలో ఉండే కుటుంబానికి అన్ని మీటర్లకు ఉచిత విద్యుత్ అమలులో లేదని.. మరి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. రాహుల్ ప్రధాని అవుతాడన్నప్పు.. మోదీ సహకారం ఎందుకు కావాలని అడుగుతారన్నారు. బీజేపీ పార్టీ తమ ఎంపీలను లాగేసుకుంటుందని మండిపడ్డారు.

# ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిన తర్వాత చర్యలు చేపడుతాం

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు గత ఏడాది అక్టోబర్ 21వ తేదీన కుంగిపోయిందని.. ఈ విషయాలను ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీకి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు సచివాలయంలో నిపుణుల కమిటీకి కాళేశ్వరం ప్రాజెక్టు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... తాము కోరిన వెంటనే జలాశక్తి శాఖ కమిటీ వేసి పరిశీలనకు పంపినందుకు హర్షం వ్యక్తం చేశారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయిన అంశంలో పునరుద్ధరణకు చేయాల్సిన అంశంలో ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు. కమిటీ సలహాలను పాటించి మేడిగడ్డను తిరిగి ఉపయోగంలోకి తెస్తామని అన్నారు. రాష్ట్రానికి ఎన్డీఎస్ఏ టీం వచ్చిందని చెప్పారు. మూడు రోజుల పాటు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఫీల్డ్ వర్క్ చేయనుందని చెప్పారు. ఎన్డీఎస్ఏ టీంకు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఇరిగేషన్, కాళేశ్వరం అవినీతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాత్ర ఉందని అన్నారు. కాంగ్రెస్ విచారణ చేయడం కాదని.. మేడిగడ్డ విషయంలో కేంద్రం ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్డీఎస్ఏ కమిటీకి నాలుగు నెలల టైం ఉందని చెప్పారు. వీలైనంత త్వరగా తాత్కాలిక నివేదిక అడుగుతున్నా మని, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.



# ఉదయనిధి స్టాలిన్‌కు హైకోర్టులో ఊరట


**చెన్నై,అక్షిత ప్రతినిధి :**

డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ కు స్వల్ప ఊరట లభించింది. సనాతన ధర్మంపై వ్యాఖ్యల వివాదంలో ఆయనతో పాటు మరో ఇద్దరు నేతలు చట్టసభ సభ్యులుగా కొనసాగడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. గతేడాది సెప్టెంబరులో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. "సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి" అంటూ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది. ఈ నేపథ్యంలో ఆయన చట్టసభ సభ్యుడిగా కొనసాగడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అప్పటి కార్యక్రమంలో పాల్గొన్న పీకే శేఖర్ బాబు, స్టాలిన్ వ్యాఖ్యలు సమర్థించిన ఎంపీ ఎ.రాజా పేర్లను అందులో చేర్చారు. ఈ విచారణ వేళ కోర్టు మంత్రి వ్యాఖ్యలను తప్పుపట్టింది. అయితే ఇంతవరకు ఆయన దోషిగా తేలలేదని గుర్తుచేసిన న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే ఇటీవల స్టాలిన్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. 'మీరు చేసిన వ్యాఖ్యలు ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయో తెలియదా? మీరేం సామాన్య పౌరుడు కాదు. ఓ మంత్రి పదవిలో ఉన్నారు' అంటూ తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే. మార్చి 15న దానిపై తదుపరి విచారణ జరగనుంది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలినేని శ్యామ్ రావు నానమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, మైలారం గ్రామానికి చెందిన పోతర్ల ఉత్తరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం రోజు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబ




సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్ ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు కొండూరు మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి ఎంపీటీసీ చిర్రా ఉపేంద్ర సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు సోమేశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉపేందర్ కార్యదర్శి మహేష్ కొమ్మురాజు సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేసిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి.......

నంగునూర్, అక్షిత ప్రతినిధి:

నంగునూరు గ్రామానికి చెందిన నీల ఇస్తారి ఇటీవల గుండెపోటుతో మరణించగా ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి దృష్టికి తీసుకు పోవడంతో తక్షణమే స్పందించి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతు తన వంతు సహాయంగా ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. వారి



కుటుంబానికి మరియు వారి బంధువులు నిరుపేద కుటుంబాలను చేదోడు వాదోడుగా ఆదుకుంటనని దేవులపల్లి యాదగిరి తెలిపారు. ఇందుకు గాను వారి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవబోయిన సంపత్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శివప్రసాద్, దాసరి కిషన్ బడే సాంబయ్య, కృపాకర్ పాల్గొన్నారు.

# నందీశ్వరుడి విగ్రహం ఊరేగింపు






**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో మల్లన్న గుట్టపై వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో నూతన గా ఏర్పాటు చేసినటువంటి నంది విగ్రహాన్ని బేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి, బేతోజు శశిధర్ దీక్షితులు ఆధ్వర్యంలో నీర్నెముల గ్రామం నుండి నిదానపల్లి గ్రామం మీదుగా మల్లన్నగుట్టపైకి ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామంలోని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నంది తీసుకెళుతున్న వాహనానికి నీళ్ల బిందెలతో స్వాగతం పలుకుతూ కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం రామన్నపేట తహసీల్దార్ లాల్ బహదూర్ దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి నందీశ్వరునికి జాలాది వాసం చేశారు.

## మల్లన్నగుట్ట బ్రహ్మోత్సవాల బందోబస్తు పార్కింగ్ పరిశీలించిన పోలీసు యంత్రాంగం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో మల్లన్న గుట్టపై వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను పార్కింగ్ మరియు బందోబస్తు విషయాలపై గ్రామ పెద్దలు మరియు చీఫ్ ఫెస్టివల్ స్పెషల్ ఆఫీసర్ తో రామన్న పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ యన్.వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ పి. మల్లయ్య, బుధవారం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పరీక్షా కేంద్రం ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజిలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

## ప్రజల పై కోట్ల రూపాయలు బారం మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజలపై 20వేల కోట్లు భారం మొపడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు వరంగల్ తూర్పు ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వ ర్యంలో వరంగల్ చౌరస్తాలో మహాధర్నా ఈ కార్యక్రమం వివి ధ డివిజన్ల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## బిజెపి మోడీ పాలనలో సామాజిక అణిచివేత



**వరంగల్, అక్షిత బ్యూరో:**

కేంద్రంలోని బిజెపి మోడీ పాలనలో సామాజిక న్యాయం కొరవడి అగ్రవర్ణాల ఆధిపత్యం కొనసాగుతున్నదని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని పార్లమెంట్ స్థానాల్లో బిఎల్ఎఫ్ అభ్యర్థులను పోటీలో నిలబెడుతున్నట్లు తెలిపారు. ఈరోజు బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) వరంగల్,మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల ఎన్నికల సన్నాహక సమావేశం కామ్రేడ్ నర్ర ప్రతాప్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్ల సూర్యప్రకాష్ మాట్లాడారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన వ్యతిరేక మనువాద బిజెపి మోడీ పాలనకు ముగింపు పలికాలని అలాగే అవినీతి అవకాశవాద రాజకీయ అభ్యర్థులను ఓడించాలని ఆ దిశలో బిఎల్ఎఫ్ బలపరిచే అభ్యర్థులను ఆదరించి పార్లమెంటుకు పంపాలని కోరారు.అనంతరం మహబూబాబాద్ వరంగల్ పార్లమెంటు స్థానాల బిఎల్ఎఫ్ కన్వీనింగ్ కమిటీని రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్ ప్రకటించారు. మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గా కంచ వెంకన్న కో కన్వీనర్ గా బాబురావు కమిటీ సభ్యులుగా వంగల రాగ సుధ గుండెబోయిన చంద్రయ్య మేక మోహన్ రావు కొత్తకొండ రాజమౌళి బిచ్చా నాయక్ బొమ్మిడ రాజమౌళి నూకల ఉపేందర్, వరంగల్ పార్లమెంటు కన్వీనర్ గా నర్ర ప్రతాప్ కోకన్వీనర్ గా మాస్ సావిత్రి కమిటీ సభ్యులుగా ఐతం నాగేష్ మంద రవి కనకం సంధ్య నీల రవీందర్ సుంచు జగదీశ్వర్ ఎమ్మెస్ రావు గుగులోతు అరుణ్ నాయక్ లను ప్రకటించారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారోజు సునీల్ ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున బిఎల్ఎఫ్ నాయకులు నాగెల్లి కొమురయ్య కన్నం వెంకన్న కందికొండ కుమారస్వామి ఎండి ఇస్మాయిల్ పరిమళ గోవర్ధన్ రాజు జన్ను రమేష్ మల్లికార్జున్ అప్పనపురి నరసయ్య నలివెల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ కొనసాగించాలి

### మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్





**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న రాష్ట్ర ప్రజలు లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ. 20వేల కోట్ల వరకు భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని కోదాడ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. బుధవారం కోదాడ నియోజకవర్గ కేంద్రంలో ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నయా నగర్ పార్టీ కార్యాలయం నుండి ఖమ్మం ఎక్స్ రోడ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తూ ఎక్స్ ఖమ్మం రోడ్లో చౌరస్తాలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ..ఎల్ఆర్ఎస్ పేరిట ప్రజల నుంచి వేల కోట్ల వరకు వసూలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని ఆయన ఆవేదనవ్యక్తంచేశారు..ఎల్ఆర్ఎస్ను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్... అధికారంలోకి రాగానే ప్రజలను పీడిస్తున్నారనిమండిపడ్డారు. .ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ చేయాలని అయన డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని అన్నారు. గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు, ఇదే కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడినరు అని ఆయన అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ కార్యక్రమంలో ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని ప్రకటించాలని, లేకుంటే భవిష్యత్తులో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు , ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, ఎల్ఆర్ఎస్ బాధితులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పార్లమెంట్ పై యువతకు అవగాహన కార్యక్రమం-

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

స్థానిక తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం నల్గొండ ఆధ్వర్యంలో పార్లమెంట్ ప్రోగ్రాం లో భాగంగా మోక్ పార్లమెంట్, నారి శక్తి, చిరు ధాన్యాలు, మై భారత్ అనే అంశాలపై యువతకు అవగాహనా సదస్సు కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్ .వి. కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశులు, పర్యావరణ వేత్త సురేషగుప్త విశిష్ట అతిధులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ యువత మోక్ పార్లమెంట్ లాంటి ప్రోగ్రాం లో ఉత్సాహంగా పాల్గొనాలని మరియు ఇలాంటి అవగాహన సదస్సులను ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు. దేశ ఉజ్వల భవిష్యత్తు కొరకై యువత తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. సురేష్ గుప్త గారు మాట్లాడుతూ చిరు ధాన్యాల వినియోగాము పై అందరు అవగాహనా కలిగి ఉండాలని కోరారు, మరియు ప్రకృతికి దగ్గరగా జీవించాలని సూచించారు. యువత తమ తమ గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్త వేర్పాటు పై ప్రజలను అవగాహన కల్పించాలని కోరారు. మోక్ పార్లమెంట్ మరియు సాంస్కృతిక కార్యక్రమంలో ప్రతిభ కనిబరిచిన యువతకు బహుమతులు మరియు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సదస్సులో ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీల, మహిళా సాధికారత కేంద్ర జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శ్రీమతి చైతన్య, నెహ్రూ యువ కేంద్ర అధికారి ప్రవీణ్ సింగ్, ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ ఆఫీసర్ రమ్య, ప్రవల్లిక, మధు, కొండా నాయక్, యువతీ యువకులు పాల్గొన్నారు.



## మామునూరు ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన తిరుపతి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మామూనూర్ డివిజన్ నూతన ఏసిపి గా బి. తిరుపతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మార్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు.

## బ్యాంక్ లావాదేవీల పై అవగాహన కలిగి ఉండాలి.

### జిల్లా సహకార బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్..




**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

బ్యాంకు లావాదేవీల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా సహకార బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెల్లంకి గ్రామంలోని రైతు వేదికలో బ్రాంచ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై తగిన సూచనలు పాటించాలని, బ్యాంకు ద్వారా ఇవ్వనున్న రుణ సదుపాయాలపై కూడా ప్రతి ఒక్కరు తప్పనిసలుగా తెలుసుకొని రుణాలను పొందాలని సూచించారు. డిపాజిట్ లపై కూడా బ్యాంకులో అధిక వడ్డీ చెల్లిస్తున్నామని, గోల్డ్ లోన్ సదుపాయం 10 నిమిషాల్లో అందజేస్తామని అన్నారు. తమ బ్యాంకు ద్వారా ఏర్పాటుచేసిన మినీ మొబైల్ ఎటిఎంను ప్రజలు సద్విని చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సూపర్వైజర్ సాంబయ్య, సంఘాల సభ్యులు,( నాయకులు పాల్గొన్నారు.

## పెద్ద మసీదు షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలను బహిరంగ వేలం వేయాలి

### సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్

**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పట్టణంలోని నడిబొడ్డులో ఉన్న పెద్ద మసీదు షాపింగ్ దుకాణాలను బహిరంగ వేలం వేయాలని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ మంగళవారం హైదరాబాద్ ప్రజాభవన్లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు కొందరు వ్యాపారస్తులు నామమాత్రపు అద్దెలతో సంవత్సరాల తరబడి తమ ఆధీనంలో చలాయి స్తూ ఒక బోర్డ్ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆయన ఆరోపించారు అర్హులైన పేదవారికి దుకాణాలు దక్కకుండా వేలంపాట గడువు అయిపోయినా గాని కమిటీ తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని వెంటనే బహిరంగ వేలం ద్వారా అర్హులైన పేదవారికి దుకాణాలు అందించకపోతే మరలా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని వారన్నారు తెలంగాణ ఒక్ఫ్బోర్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కోదాడ పెద్ద మసీదు కమిటీ వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## 12 రోజుల్లో పెళ్లి పెట్టుకొని యువతి ఆత్మహత్య.

### ఆలస్యంగా వెలుగులోకి ఘటన....

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



గచ్చిబౌలి డివిజన్ కొత్తగూడలోని హాస్టల్లో ఉంటున్న విద్యా శ్రీ (23)రాజన్న సిలిసిల్ల జిల్లా కు చెందిన విద్యా శ్రీ గచ్చిబౌలిలోని ఓ ఐ.టి కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తుంది..ఈ నెల మార్చి 17న యువతికి పెద్దల సమక్షంలో వివాహం నిశ్చయం అయ్యింది.కాబోయే భర్తతో గురువారం ప్రీ వెడ్డింగ్ షూట్ కు వెళ్లాల్సి ఉందని కానీ సోమవారం హాస్టల్ గది లోని బాత్ రూంలో షవర్ రాడ్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డ యువతి యువతి ఆత్మహత్య కు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న గచ్చిబౌలి పోలీసులు.

# ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

## అవాజ్ జిల్లా అధ్యక్షులు అంజద్



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

వైద్యం పేరిట ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎండి అంజద్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడలోని చిన్నపిల్లల ప్రైవేట్ ఆస్పత్రులు వైద్యులు వైద్యం పేరిట పిల్లల ప్రాణాలతో చెలగాటమారుతున్నారని ఆరోపించారు. వైద్యం అందిస్తున్నామని నటిస్తూ వైద్యం అందించకుండా మూడు రోజులపాటు తన తమ్ముడికి కుమారుడిని ఆసుపత్రిలో ఉంచుకొని నిర్లక్ష్యం వహించార ని ఆరోపించారు. చివరికి గుండె సమస్య ఉందని వెంటనే హైదరాబాద్కు తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. ఎలాంటి జబ్బు లేకుండా ఆస్పత్రిలో ఉంచుకొని వేలాది రూపాయలు వసూలు చేశారని చివరికి హైదరాబాద్ కు పంపించి చేతులు దులుపుకున్నారని ధ్వజమెత్తారు. మిర్యాలగూడలో ప్రైవేట్ ఆస్పత్రిలో మాఫియా నడుస్తుందని కనీసం ప్రాథమిక చికిత్స కూడా అందించడం లేదని వైద్యం పేరిట ప్రజల రక్తం తాగుతున్నారని విమర్శించారు. వైద్యం పేరిట డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై వైద్యాధికారులు చర్యలు తీసుకొని పేద ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. అవాజ్ జిల్లా నాయకులు అఫాన్అలీ, ఖాజా మొయినోద్దీన్ ఉన్నారు.

# తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సంఘం శేరిలింగంపల్లి ఇంఛార్జి గా బంగారం లోకేష్ కుమార్...



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:

శేరిలింగంపల్లి గ్రేటర్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా హైదరాబాద్ సమావేశం ప్రెస్ క్లబ్ లో వ్యవస్థాపక ఫౌండర్ జన్ను కనకరాజు మాదిగ నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కోర్రీపల్లి శ్రీనివాస్ మాదిగ హాజరై కమిటీలు వేయడం జరిగింది. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సంఘం శేరిలింగంపల్లి నియోజవర్గం ఇంఛార్జి గా బంగారం లోకేష్ కుమార్ ను నియమించారు. ఈ సంద్భంగా బంగారం లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ. బీసీ. మైనార్టీలు ఏ సమస్య ఉందని నా దృష్టి కి వచ్చిన, నాకు తెలియపరిచిన సమస్య పరిష్కరించే విధంగా పని చేసినందుకు నన్ను గుర్తించి పదవి ఇచ్చినందుకు సంఘ పెద్దలకు ధన్యవాదములు తెలియజేస్తూ నాకు ఇచ్చినటువంటి బాధ్యతను అంబేద్కర్ ఆశయ సాధనకు, అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి, ఆత్మగౌరవం కోసం అహర్నిశలు కృషి చేస్తూ మరియు ప్రజా సమస్యలపై నావంతు బాధ్యతగా పరిష్కరించి బాధ్యతగా వ్యవహరిస్తానని బంగారం లోకేష్ కుమార్ మాదిగ ఈ సందర్భంగా ఆయన తెలిపారు...

# మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం.. సన్మానం

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈనెల 8న పురస్కరించుకొని మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో బుధవారం డిపో మేనేజర్ బి.పాల్ ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈనెల 8న మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు సిబ్బంది విధి నిర్వహణలో పాల్గొనున్నారని ముందస్తుగా మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగిందని మేనేజర్ పాల్ తెలిపారు. డిపోలో 52 మంది మహిళా కండక్టర్లలలో, అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి,డిపోకు ఆర్థికంగా అధిక ఆదాయం సాధించిన మహిళా కండక్టర్లు రమణ ,సైదమ్మ, పుష్ప, ఆర్వి.లక్ష్మి ,కండక్టర్లను, సెక్యూరిటీ విభాగంలో జయలక్ష్మి , నిత్యము బస్సులో మహిళా ప్రయాణికులు ధనలక్ష్మి మాధలాపురం, శోభారాణి సూర్యాపేట, మల్లమ్మ నేతాపురం, విచ్యా తుంగపాడు, ఉష గుర్రంపోడు గ్రామాల మహిళలను సన్మానించారు.కార్యక్రమంలో ఎంఎఫ్ యాదగిరి, సూపరింటెండెంట్ యాదగిరి, సీనియర్ ఆసిస్టెంట్ శ్రీనివాస్, మహిళా కండక్టర్లు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల



అమరావతి,అక్షిత ప్రతినిధి :

ఏపీలో వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్–2023లో ఏర్పడిన కరువు సాయంతో పాటు రబీ సీజన్ ఆరంభంలో గతేడాది డిసెంబర్‌లో సంభవించిన మిచాంగ్ తుపాన్ వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు పంట నష్టపరిహారాన్ని వైసీపీ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విపత్తుల వల్ల నష్టపోయిన 11.59 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 1,294.58 కోట్ల పరిహారాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ఐదేళ్లుగా రైతులకు అండగా ఉంటున్నామన్నారు. పంట నష్టపోయిన రైతులకు తోడుగా ఉంటున్నామని చెప్పుకొచ్చారు. సచివాలయ పరిధిలోనే పంటనష్టపోయిన రైతుల లిస్ట్ ఉంటుందన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా రైతులకు పరిహారం ఇస్తున్నాం.. రైతులకు నష్టం కలగకుండా రంగు మారినా ధాన్యం కొనుగోలు చేశామని ఆయన చెప్పుకొచ్చారు. ఖరీఫ్–2023లో 103 మండలాలను కరువు మండలాలను ప్రకటించడమే కాకుండా.. ఆయా మండలాల పరిధిలో 14.24 లక్షల ఎకరాల్లో 33 శాతం కంటే ఎక్కువగా పంటలు కోల్పోయిన 6,59,897 మంది రైతులకు రూ. 847.22 కోట్ల పెట్టుబడి రాయితీని అందిస్తున్నాం.. మేలో కురిసిన అకాల వర్షాల వల్ల 5 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న 1,892 మంది రైతులకు రూ. 5 కోట్లు కోత అనంతరం పంట నష్టపరిహారం ఇస్తున్నామని సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. మిచాంగ్ తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలు, గాలుల వల్ల జరిగిన పంట నష్టంతో పాటు నేల కోత, ఇసుక మేటలు కారణంగా నష్టపోయిన 4.61లక్షల మంది రైతులకు రూ. 442.36 కోట్ల పెట్టుబడి రాయితీని ఇస్తున్నట్లు సీఎం జగన్ చెప్పుకొచ్చారు. తాజాగా జమ చేసిన ఇన్‌పుట్ సబ్సిడీతో కలిపి ఈ ఐదేళ్లలో 34.41 లక్షల మంది రైతులకు రూ. 3,261.60 కోట్లు పెట్టుబడి రాయితీని వైసీపీ ప్రభుత్వం అందించింది. ఈ 57 నెలల్లో పెట్టుబడి రాయితీ కింద 22.82 లక్షల వ్యవసాయ, ఉద్యాన, పట్టు రైతుల ఖాతాలకు రూ. 1,967.02 కోట్లు నేరుగా సీఎం జగన్ జమ చేశారు.

# ములుగును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..మంత్రి సీతక్క



ములుగు, అక్షిత ప్రతినిధి :

ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.బుదవారం జిల్లాలోని ఇంచర్ల గ్రామం లో గల యం ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఎస్పీ శభరిష్ , ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రామిశ్రా తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని శాశ్వత అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగి ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందేలా చూడాలని జీతం కోసం పని చేయకుండా ప్రజల కోసం పనిచేస్తే ప్రజలు కలకాలం అధికారులను గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. అభివృద్ధి పథంలో నడిపించాలంటే అధికారులందరూ ఒక జట్టుగా ఏర్పడి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అన్నారు.ఉద్యోగుల వద్దకు ప్రజలు తమ సమస్యలను తెలుపడానికి వచ్చే సమయం లో వారికి ఓపికతో సమాధానం చెప్పి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ప్రజలకు సేవ చేస్తే ప్రజలు అధికారులనే దేవుళ్ళుగా కొలుస్తారని అన్నారు. గ్రామాలలో చిన్నచిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి వాటి ద్వారా స్థానిక యువతకు మహిళలకు ఉపాధి కల్పించే విధంగా నూతన విధానాలను ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. గ్రామాలలో అధికారుల తీరు గ్రామాలకు వన్నె తెచ్చేలా ఉండాలని అటవీ అధికారులు ముఖ్యంగా అడవుల వల్ల ప్రజలకు ఎలాంటి లాభాలు చేకూరుతాయో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం కోసం జిల్లా అధికారులు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేయాలని దాని ద్వారా గ్రామాల సమస్యలపై అధికారులకు సరైన అవగాహన వస్తుందని అధికారులందరూ ఒకే లక్ష్యంతో పనిలో పోటీపడి పని చేయాలని అన్నారు. నియోజకవర్గంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామాలలో సిసి రోడ్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, డి ఆర్ డి ఓ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందించాలని స్వయం సహాయక మహిళా సంఘాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.ములుగు జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో ధరణి గైడ్లైన్స్ ప్రకారం భూ సమస్యలకు పరిష్కారం చూపాలని , కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల నూతన భవన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరంలోపు నూతన భవనాలు విద్యార్థులకు అందుబాటులోకి రావాలని నూతన విద్యా సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలల ఆవరణలోనే అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తూ నర్సరీ తరగతులను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 40 పాఠశాలలలో డిజిటల్ తరగతులు ప్రారంభించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని విద్యార్థులు దేశానికి మానవ వనరులు కాబట్టి పాఠశాలలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మేడారం స్తూపం ప్రాంతంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ములుగు ఏరియా హాస్పిటల్ లో వైద్య సిబ్బంది కొరత ఉందని వాటికి సంబందించిన ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో నూతనంగా ప్రారంభం కానున్న వైద్య కళాశాలకు ప్రిన్సిపాల్ ను నియమించే విధంగా చూస్తామని తెలిపారు.గిరిజనులకు ఐటీడీఏలో అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని నూతన ఐటిడిఏ భవనం కొరకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఏఎన్ఎం , జూనియర్ లెక్చరర్స్ జీతాలు కొంతకాలంగా పెండింగ్ ఉన్నాయని త్వరలోనే జీతాలు చెల్లించే విధంగా చూస్తామని త్వరలోనే ఐటీడీఏ అధికారులతో పూర్తి స్థాయి రివ్యూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ అభివృద్ధి పనుల రూపకల్పన సిద్ధం చేయాలని మంజూరు చేసిన పనులు వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధి కోసం 10 కోట్ల రూపాయల నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి పనులు జరగాలని ముఖ్యంగా వరదల సమయంలో ధ్వంసం అయిన కొండాయి వంతెన కోసం ప్రభుత్వం శాశ్వతం పరిష్కారం దిశగా ఆలోచించి 9 కోట్ల రూపాయలతో నూతన వంతెన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ , మహబూబాబాద్ అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు)లెనిన్ వాత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి , ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ , ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి ,డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, ములుగు భూపాలపల్లి మహబూబాబాద్ జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

# చిన్నకోడూరు మీదుగా ఇల్లంతకుంట కు బస్సును కేటాయించలని డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

చిన్నకోడూరు,మార్చి 6,అక్షిత న్యూస్:

గతంలో సిద్దిపేట నుండి చిన్నకోడూరు మీదుగా ఇల్లంతకుంట వెళ్లే సిద్దిపేట డిపో బస్సు గత 3 సంవత్సరాలు గా రావడం లేదని ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చెపట్టిన మహా లక్ష్మి పథకం మహిళలకు ఉపయోగపడాలంటే తప్పనిసరిగా మళ్ళీ అట్టి బస్సును సిద్దిపేట నుండి చిన్నకోడూరు, మాచపూర్,సలంద్రి కమ్మర్లపల్లి,అల్లీపూర్, కిష్టాపూర్ మీదుగా ఇల్లంతకుంట వెళ్లే సిద్దిపేట డిపో బస్సును తిరిగి పునాప్రారంభించి రోజుకు 4 ట్రిప్పులు నడపాలని వినతి పత్రం అందజేశారు ఇట్టి విషయం పై డిపో మేనేజర్ స్పందించి వారం రోజుల్లోపు సిద్దిపేట నుండి ఇల్లంతకుంట వెళ్లే బస్సు ను మళ్ళీ పునాప్రారంభీస్తామని హామీ ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ తదితరులు పాల్గొన్నారు



# భువనగిరి ఎంపీ టికెట్ దూదిమెట్ల బాలరాజ్ కు కేటాయించాలి - బీసీ నాయకులు కొండలు యాదవ్



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నుంచి భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా స్టీఫెన్ గ్రోడ్స్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ కు టికెట్ కేటాయించాలని నాంపల్లి మండలం బండ తిమ్మాపురం గ్రామానికి చెందిన బీసీ నాయకులు కొండల్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నుంచి పార్లమెంట్ సభ్యుడిగా బాలరాజు యాదవ్ కు టికెట్టు అవకాశం కల్పిస్తే భారీ మెజారిటీతో గెలుపొంది. భువనగిరి డివిజన్ నీ మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు.

# సిద్ధుల గుట్ట ఉత్సవ కమిటీ చైర్మన్ గాలి కృష్ణ...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు సిద్దులగుట్ట ఉత్సవ కమిటీ చైర్మన్ గా గాలి కృష్ణను నియమించినట్లు ఉత్తర్వులు చేశారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు...డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం ఆయనను నియమించినట్లు పేర్కొన్నారు. డైరెక్టర్ లుగా జి. హరనాథ్, అలెటి సిద్దిరాములు, ఆరేళ్ళ భాస్కర్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఈర్ల శివరాములు, వల్లల సత్యనారాయణ, జంగిటి కల్యాణి – నరేష్, పోచంపల్లి శ్రీను, నీల మధు, సానికే రాజు, నుకల భూపాల్ రెడ్డి, బైరగొని కనకయ్య లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమను నియమించినందుకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 6 నుండి 9 వరకు శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు...


# ఎండిన పంటలకు భరోసా ఏదీ?


## ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్ప గూడెం, అన్నారం గ్రామాలలో నీరులేక ఎండిపోయిన పంటపొలాలు సిపిఎం బృందం బుధవారం పరిశీలించారు. మంత్రులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇవ్వాలిఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని మండలాలో అనేక గ్రామాలలో సుమారు కొన్ని వందల ఎకరాలు పంట చేతికందే సమయంలో పూర్తిగా ఎండిపోవడం జరిగాయని ముఖ్యంగా వరి పంటలు రైతులకు కోతకు వచ్చే దశలో మరియు మరికొన్ని పాలు పోసుకొని ఈనే దశలో ఈ రకంగా పంటలు ఎండిపోవడం జరుగుతుంది. సుమారు ఒక ఎకరాకు 25 వేల నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు దిక్కుతోచనే పరిస్థితిలో అప్పుల బాధలతో అల్లాడుతున్నారు, కౌలు రైతుల పరిస్థితి ఇంకా గోరంగా ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గం లో అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం నుండి తాగునీరు ట్యాంకర్ల ద్వారా తీసుకొచ్చి కాలం గడుపుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగము, మంత్రులు,ప్రభుత్వ అధికారులు తక్షణమే ప్రత్యేక సమావేశం నిర్వహించి ముఖ్యంగా వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులు కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని అన్నారు. తాగునీరు సమస్య కోసం మండల స్థాయి అధికారులు స్పెషల్ అధికారులు గ్రామా కార్యదర్శులతో సమావేశం నిర్వహించి టాంకర్ల ద్వారా తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించి అదే రకంగా మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రెండు పూటలా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, శ్రీను, నాగయ్య, నాగరాజు, రవి రైతులు పాల్గొన్నారు. రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేసారు.సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని మండలాలో అనేక గ్రామాలలో సుమారు కొన్ని వందల ఎకరాలు పంట చేతికందే సమయంలో పూర్తిగా ఎండిపోవడం జరిగాయని ముఖ్యంగా వరి పంటలు రైతులకు కోతకు వచ్చే దశలో మరియు మరికొన్ని పాలు పోసుకొని ఈనే దశలో ఈ రకంగా పంటలు ఎండిపోవడం జరుగుతుంది. సుమారు ఒక ఎకరాకు 25 వేల నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు దిక్కుతోచనే పరిస్థితిలో అప్పుల బాధలతో అల్లాడుతున్నారు, కౌలు రైతుల పరిస్థితి ఇంకా గోరంగా ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం నుండి తాగునీరు ట్యాంకర్ల ద్వారా తీసుకొచ్చి కాలం గడుపుతున్నారు. ప్రభుత్వయంత్రంగం, మంత్రులు,ప్రభుత్వ అధికారులు తక్షణమే ప్రత్యేక సమావేశం నిర్వహించి ముఖ్యంగా వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులు కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని అన్నారు. తాగునీరు సమస్య కోసం మండల స్థాయి అధికారులు స్పెషల్ అధికారులు గ్రామా కార్యదర్శులతో సమావేశం నిర్వహించి టాంకర్ల ద్వారా తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించి అదే రకంగా మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రెండు పూటలా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, శ్రీను, నాగయ్య, నాగరాజు, రవి రైతులు పాల్గొన్నారు.







# రైతుల మేలుకే రైతు నేస్తం





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రైతునేస్తం సక్రమంగా నిర్వహిస్తే ప్రయోజనం ఉంటుందని రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఒకరిద్దరు రైతులు పేర్కొన్నారు. రైతునేస్తంను రాష్ట్రంలోని 110కేంద్రాలలో ఒకటైన మిర్యాలగూడ రైతువేదికలో రైతునేస్తం బుధవారం ప్రారంభించారు. రైతునేస్తం, రైతుబంధు అని పేర్లు పెడ్తున్నారని పేరుకు తగ్గట్టు రైతుకు ఆదరణ లేదని రైతులు అన్నారు. రైతునేస్తం వల్ల రైతులు శాస్త్రవేట్టలతోనూతన సాంకేతిక పరిజ్ఞానం పొందే అవకాశాలున్నాయని అధికారులు పేర్కొన్నారు. శాస్త్రవేత్తలతో చర్చించే అవకాశం నేస్తం వల్ల కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో మిర్యాలగూడ రైతు వేదికలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఆర్డీఓ బి.చెన్నయ్య, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. నాగమణి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీధర్, సహాయ కార్యదర్శి మధుబాబు, పిఎ సిఎస్ చైర్మన్లు, రైతులు, మిర్యాలగూడ, దామరచర్ల వేములపల్లి, మాడ్గులపల్లి అడవిదేవులపల్లి మండల వ్యవసాయాధికారులు గుర్రం సరిత, కల్యాణచక్రవర్తి, ఋషియేంద్రమణి, అర్చన, సైదానాయక్ లు పాల్గొన్నారు.

# నీటి విడుదల చేసి పంటలను కాపాడండి

## ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలి

## ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**










ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని, నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీరు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని రాష్ట్ర మాజీ సిఎం, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కె.చంద్రశేఖరరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీ.రామారావు పిలుపు మేరకు మన మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు పార్టీ శ్రేణులు బుధవారం ధర్నా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, అభిమానులు కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున హాజరై ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓ కి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఇందులో భాగంగా వెంటనే 25 లక్షల 43 వేల మంది లబ్ధిదారుల నుంచి దాదాపు 20వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం వసూలు చేయాలని నిర్ణయించిందో అట్టి నిర్ణయాన్ని మానుకొని చేసి వెంటనే ప్రభుత్వమే ఉచితంగా ఎల్ఆర్ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎడమ కాల్వకు నీళ్లు విడుదల చేసి రానున్న వేసవికాలంలో ప్రజలకు తాగునీరు, సాగునీరుకి ఎద్దడి లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీఓ నెంబర్ 58, 59 బిఆర్ఎస్ ప్రభుత్వం ఏదైతే చేపట్టిందో ఆ జీఓను కొనసాగించి పేద ప్రజలకు ఒక భరోసాని కల్పించి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిర్యాలగూడ మండల ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, అడవిదేవులపల్లి ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జడ్పిటిసి కుర్ర సేవ్యానాయక్, నల్గొండ జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు మోహ్సీన్ అలీ, అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య ,మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మహిళ విభాగం అధ్యక్ష , కార్యదర్శులు పెండ్యాల పద్మ, కొడాటి రమా, రాఖీ పెరుమళ్ల, అన్ని గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పట్టణం, అన్ని మండలాల అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర డిజిల్ దొంగల ముఠా అరెస్టు

## రూ.6 లక్షల రూపాయలు ,700 లీటర్ల డీజిల్,మూడు ఇన్నోవా,ఒక జైలో వాహనం స్వాదీనం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





గత కొన్ని రోజులుగా నల్గొండ మరియు సూర్యపేట జిల్లాలోని రహదారుల వెంబడి పార్క్ చేసియున్న లారిలను టార్గెట్ గా చేసి, డ్రైవరులు నిద్రమత్తులో ఉన్న సమయంలో లారీ డీజిల్ ట్యాంక్ తాళాలు పగులగొట్టిగాని లేదా స్క్రూలు తీసిగాని డీజిల్ ను దొంగిలించుకొని ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా ఇన్నోవా వాహనాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి తరలించుచూ నేరాలకు పాల్పడుతున్న ముఠాను నల్గొండ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఎస్పీ చందనాదీప్తి ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డీఎస్పీ కే. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో మిర్యాలగూడ రూరల్ సిఐ కే.వీరబాబు ఆద్వర్యంలో వాడపల్లి ఎస్ఐ, సిబ్బంది, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణు సహాయంతో ఇట్టి నేరాలకు పాల్పడుతున్న నేరస్తులను పట్టుకొని పలు నేరాలు చేధించి తదుపరి నేరములు కాకుండా అడ్డుకొని అద్భుతమైన ప్రతిభతో పోలీస్ లపై ప్రజలకు ఉన్న నమ్మకాని మరింత పెంచడం జరిగినదన్నారు. నల్గొండ జిల్లాలో నేరాలు చేస్తే పోలీస్ లకు పట్టుబడుతామనే భయాన్ని నేరస్తులకు కలిగించడం జరిగినది.

నిందితులు వి బాణావత్ బాలబద్దునాయక్ ఏ బాలు నాయక్, వృత్తి వ్యవసాయం, నివాసం సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా, బాణావత్ గోవింద్ నాయక్ వృత్తిబీ వ్యవసాయం, నివాసం సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా,మేరజుత్ శ్రీను నాయక్ వృత్తి వ్యవసాయం, నివాసం సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా, ముడావత్ వెంకటేశ్వర్లు నాయక్ వృత్తి వ్యవసాయం, నివాసం సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా,

వద్య రాజు నాయక్ వృత్తి ఆటో డ్రైవర్, నివాసం కొత్తపల్లి గ్రామం, నేరేడుగొమ్ము మండలం నల్లగొండ జిల్లా, మేరజుత్ బాబ్రీ నాయక్ కూలి సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లాకు చెందిన

సొంత గ్రామం సీతారాంపురం తండా, పల్నాడు జిల్లా నుండి 3 ఇన్నోవా వాహనాలు ఒక జైలో వాహనాలలో రాత్రి సమయంలో నల్గొండ, సూర్యపేట జిల్లా పరిదిలోని హైవేల వెంట పార్క్ చేయబడి ఉన్న లారిలను టార్గెట్ చేసి, డ్రైవర్లు నిద్రమత్తులో ఉన్నది గమనించి లారీ డీజిల్ ట్యాంక్ తాళాలు పగులగొట్టిగాని లేదా స్క్రూలు తీసిగాని పైప్ సహాయంతో డీజిల్ ను క్యాన్లలో నింపుకొని వారి యొక్క ఇన్నోవా, జైలో వాహనాలలో ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించి , దొంగిలించిన డీజిల్ ను అమ్ముకొని సొమ్ము చేసుకునేవారన్నారు. అదేవిధంగా గత నెల రోజులుగా దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన నేనావత్ టాకు నాయక్ అలియాస్ టాగూరు అను అతడు వీరి వద్ద నుండి సుమారు 1500 లీటర్ల డిజిల్ ను తక్కువ దరకు కొనుగోలు చేశారన్నారు. సదరు వ్యక్తి నుండి ప్రస్తుతం 700 లీటర్ల డిజిల్ ను స్వాదినపరుచుకొన్నారన్నారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు. నేర పరిశోధనలో భాగంగా బుధవారం తెల్లవారుజామున వాడపల్లి ఎస్ఐ తన సిబ్బంధితో కలసి పెట్రోల్లింగ్ లో భాగంగా ఆర్టీఏ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేయుచుండగా అదే సమయంలో సదరు నేరస్తులు ఆరుగురు రెండు రెండు ఇన్నోవా వాహనాలలో ఆంధ్ర వైపుకు వెళ్తుండగా, వారిపై అనుమానం కలిగి వాహనాలను తనిఖీ చేయగా వాటినందు డీజిల్ క్యాన్లు, పైప్ లు కలిగి ఉండగా వారిని పట్టుబడు చేసి విచారించగా సదరు వ్యక్తులు చేసిన నేరంను ఒప్పుకున్నారన్నారు.

కేసులను చేధించి ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగేలాచేసిన మిర్యాలగూడ రూరల్ సిఐని, వాడపల్లి ఎస్ఐ, వారి సిబ్బందిని ఎస్పి అబినందించడం జరిగింది. నిందితులపై

వాడపల్లి పోలీస్ స్టేషన్లో సెక్షన్ 379 ఐపీసీకింద 4కేసులు,

మిర్యాలగూడ ఒన్ టౌన్లో 2 కేసులు 379 ఐపీసీ,

మిర్యాలగూడ రూరల్ లో 2 కేసులు ఐపీసీ, 379 ఐపీసి

వేములపల్లిలో 3 దొంగ తనాలు 379 ఐపీసీ,

379 ఐపీసీ, మాడ్గులపల్లి%శ్రీశీ% 379 ఐపీసీ

చిట్యాల లో 3 379 ఐపీసీ

379 ఐపీసీ, 379 ఐపీసీ నార్కట్పల్లిలో అండర్ సెక్షన్ 379 ఐపీసీ


కట్టంగూర్లో ఒకటి అండర్ సెక్షన్ 379 ఐపీసీ కింద కేసులు నమోదై ఉన్నాయన్నారు.

# పాలకుర్తి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన...

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 7 నుంచి 11 వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అలాగే ఎండాకాలం కావడంతో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సౌకర్యం అధికంగా అందించాలన్నారు. అదే విధంగా టాయిలెట్స్ నిర్వహణ, క్యూ లైన్స్, చలువ పందిళ్ళు, కళ్యాణ మండపం, ప్రసాదం కౌంటర్లను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి మందులు, 108 వాహనం అందుబాటులో ఉండాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి కి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించారు. అలాగే రికార్డ్ రూం ను తనిఖీ చేసి లేటెస్ట్ ఆన్లైన్ రికార్డ్ గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలను పరిశీలించి గృహజ్యోతి, మహాలక్ష్మి పథకానికి సంబంధించి లబ్ధిదారుల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో లబ్ధిదారుల వివరాలను నమోదు చేసి లబ్ధిదారుల నుంచి పథకానికి సంబంధించిన సరైన డాక్యుమెంట్ లను సేకరించాలన్నారు. అదే విధంగా ప్రతి రోజూ ప్రజాపాలన సేవా కేంద్రాలకు వచ్చిన లబ్ధిదారుల వివరాలపై రిజిస్టర్ ను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ లక్ష్మి ప్రసన్న, ఎంఆర్వో వెంకటేశం, ఎంపిడిఓ రాములు, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక కార్యకర్త రామకృష్ణ సేవలు అభినందనీయం: ఎస్ ఐ షేక్ మస్తాన్

గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి



మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా పసర పోలీస్ స్టేషన్ పరిధిల సామాజిక కార్యకర్త రామకృష్ణ చేసిన సేవలు అభినందనీయమని ఎస్ఐ షేక్ మస్తాన్ అన్నారు. బుధవారం పసర పోలీస్ స్టేషన్లో రామకృష్ణ సేవలకు గుర్తింపుగా స్టేషన్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మస్తాన్ మాట్లాడుతూ జాతర బందోబస్తు రీత్యా,,సుదూర ప్రాంతాల నుండి వచ్చిన పోలీస్ అధికారులకు,సిబ్బందికి 5 రోజుల పాటు మా ఆదేశానుసారం , మాతో పాటు,విధులకు వచ్చిన వారికి అవసరమయిన సేవలు అందిస్తూ ,మాకు సహకరించి న రామ కృష్ణ ను అభినందిస్తూ ఈ రోజు మా సిబ్బంది తో ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు. అనంతరం సన్మాన గ్రహీత రామ కృష్ణ మాట్లాడుతూ పసర ఎస్సై మస్తాన్ ,సిబ్బంది 5 రోజుల పాటు దూర ప్రాంతాల నుండి వచ్చిన 500 మంది పై చిలుకు ,పోలీస్ అధికారులకు ,సిబ్బందికి మంచి వసతులు కల్పిస్తూ ,భక్తులకు ట్రాఫిక్ పరంగా ఎలాంటి ఇబ్బందులూ పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ వారు జాతరకు వచ్చే భక్తులకు చేస్తున్న సేవలు మరవ లేనివి అని తెలుపుతూ,పస రా పోలీస్ వారికి ,భక్తులకు ,సేవ చేయడం సమ్మక్క సారలమ్మ ల అనుగ్రహం అని అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి , జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఫోటోలకు పాలాభిషేకం....



జనగామ, అక్షిత ప్రతినిధి:

గృహజ్యోతి పథకం జీరో బిల్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ పథకం క్రింద జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డి. సి. సి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మరి ప్రతాప్ రెడ్డీ గారికి పాలాభిషేకం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అకిరెడ్డి శ్రీదర్, యూత్ అధ్యక్షుడు శ్రీపతి, అనిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యాకర్తలు పాలాభిషేకం... కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు చల్లారం బాలమ్మ జ్ఞాపకార్థం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం....

నంగునూర్, అక్షిత ప్రతినిధి:



నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో కీర్తిశేషులు చల్లారం బాలమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో పది రోజుల క్రితం మరణించిన ఆరుట్ల అబ్బు లింగం కుటుంబాన్ని పరామర్శించి వారికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



అక్షిత న్యూస్ రాయపర్తి

మండలం లోని పానిష్ తండా గ్రామానికీ చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు భిక్షపతి , మాజీ వార్డు సభ్యులు రవి, భాగ్య, సీనియర్ నాయకులు బిచ్య, వేణు, రాంచంద్రు, మైబు, సురేందర్, వీరందరూ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరమన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి



ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కొత్త పాత కార్యకర్తలను కలుపుకొని పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పి ఏసి డైరెక్టర్ కుంట రమేష్,మైలారం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, పనిష్ తండ నాయకులు పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌ను ఫీజు వెంటనే రద్దు చేయాలి...

-ఆనాడు కోర్టు కు వెళ్ళింది మిరే..

-ఆనాడు ఎల్ఆర్ఎస్ చెల్లించవద్దన్నా బట్టి విక్రమార్క...

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...

జనగామ, అక్షిత ప్రతినిధి:





ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు వసూలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజల మీద తీవ్రమైన ఆర్థిక భారం మోపెందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్ఆర్ఎస్ ఫీజు రద్దు చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ ఆధ్వర్యంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ ధర్నా కార్యక్రమం చేపట్టారు.. ఈసందర్భంగా పల్లా మాట్లాడుతూ...ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని చెప్పారని, అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ పార్టీ నేతలు మాటమార్చారు.గతంలో ఎల్ఆర్ఎస్ కోసం మా ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. కేవలం రూ.1000తో రిజిస్టర్ చేశాము. ఆ రోజు మమ్మల్ని తప్పుపడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోర్టుకు వెళ్లారు. ఇప్పటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారని, ఎవరూ ఎల్ఆర్ఎస్ కట్టొద్దని భట్టి పిలుపునిచ్చారని..ఉచితంగా భూములను రెగ్యులరైజ్ చేస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారని, నో ఎల్ఆర్ఎస్..నో బీఆర్ ఎస్ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారని పల్లా గుర్తు చేశారు.బీఆర్ ఎస్ పాలనలో ప్రతి విషయంపై కాంగ్రెస్ ఆరోపణలు చేసింది..అయితే తమ ప్రభుత్వ పథకాలనే ప్రస్తుత సర్కారు కొనసాగిస్తున్నది..ఇందుకు ఎల్ఆర్ఎస్ పథకమే దీనికి ఉదాహరణ అని గుర్తు చేశారు.పేదల నుండి సొమ్ము దోచుకుంటున్నారని సీతక్క ఆనాడు అన్నారని, ఇప్పుడు ఎల్ఆర్ ఎస్ ఫీజుల వసూళ్లపై భట్టి, ఉత్తమ్, సీతక్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉచితం అని ఇప్పుడు ప్రజల నుంచి రూ.20 వేల కోట్లు వసూలు చేయడానికి సిద్ధపడ్డారు..దిని వల్ల 25 లక్షల పైచిలుకు కుటుంబాలకు భారం పడుతుంది..ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు వసూలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం భారం మోపుతోంది..మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ కట్టి తీరాలని ప్రజల మెడమీద కత్తి పెట్టారని, ఎల్ఆర్ఎస్ ప్రభుత్వ ఖజానా నింపడానికే అన్నట్లుగా ఉందని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్ఆర్ఎస్‌ను వెంటనే విరమించు కోవాలి. కాంగ్రెస్ చెప్పినట్లు ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు.

# బడా నిర్మాణదారుల సంస్థ కబంధ హస్తంలో మొండికుంట...

జాడ లేని ఇరిగేషన్..రెవెన్యూ అధికారులు..

ఎఫ్ టి ఎల్ లో ఐరన్ సీడ్స్ తో భారీ కాంపౌండ్ వాల్ బఫర్లో జూన్లో పనులు...

ఈ తత్తంగమంతా రెవెన్యూ ఇరిగేషన్.తెలిసే జరుగుతుందా.

అటువైపు చూడని అధికారులు...

కబ్జాదారుల అక్రమాలకు చెక్ పెట్టేదె ఎవరు..?








మేడ్చల్, అక్షిత బ్యూరో :

రోజు రోజుకు చెరువులు కుంటలు కబ్జాలు జరుగుతున్నాయి. భూకబ్జాదారులు చెరువులు కుంటలు కబ్జా చేసి అపార్ట్మెంట్. విల్లాలు నిర్మిస్తున్నారు. చెరువు శిఖం భూమిని కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తే ప్రకృతికి మనుషులకు జరిగే నష్టం అంతా ఇంత కాదు చెరువు శిఖం భూములలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేసింది సర్కారు యంత్రాంగం నిర్లక్ష్యంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు క్రమక్రమంగా చెరువులను.పూడుస్తూ అక్రమ దందాను.కొనసాగిస్తున్నారు. అంతరించిపోతున్న చెరువులు కుంటలు కాపాడేదెవరు. రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యానికి. కనుమరుగై పోతున్న. కుంటలు.దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో. బౌరంపేట్ మొండి కుంట ఎఫ్ టి ఎల్ లో సర్వేనెంబర్ 244 ఈ కుంట విస్తరణ నాలుగు ఎకరాల.20 గుంటలు బడా సంస్థ నిర్మాణదారులు ఎఫ్ టి ఎల్ లో ఐరన్ సీడ్స్ భారీగా కాంపౌండ్ వాల్ నిర్మాణాలు. బఫర్ జూన్ లోపల పనులు జరుగుతున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని వినికిడి. బడా సంస్థ నిర్మాణదారులతో బేరం కుదిరించుకున్నారా. అని చర్చించుకుంటున్నారు ప్రజలు. ఇంత జరుగుతున్న చర్యలు చేపట్టకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయంపై గండి మైసమ్మ మండల తాసిల్దార్. సయ్యద్ అబ్దుల్ మతిన్ మీడియా వివరణ : కోరగా రెవెన్యూ ఇన్స్పెక్టర్కు భారతి కి వెంటనే ఎఫ్ టి ఎల్ మొండికుంటలో ఎలాంటి నిర్మాణాలు జరుగుతున్నాయో. సర్వేయర్ ఇరిగేషన్ జాయింట్ యాక్షన్ టీం తో. పరిశీలన చేసి చర్యలు చేపట్టాలని తెలిపారు.కుంటలలో కబ్జాలను అడ్డుకొని కుంటలను రక్షించవలసిందిగా.ప్రజలు కోరుతున్నారు...

# కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం



గరిడేపల్లి అక్షిత న్యూస్.

హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం %×ం××% నిర్వహిస్తున్నటువంటి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం లో భాగంగా 6 వ రోజుకి చేరుకుంది.బుధవారం గరిడేపల్లి మండలం రాయినిగూడెం, కాల్వ పల్లి గ్రామాలలో అధికారిక విద్య,సాధారణ ఉపాదిలో లేని యువత సమాచారం కోసం సర్వే నిర్వహించడం జరిగింది. అలాగే ఉన్నత పాఠశాలలో ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు రక్త వర్గాలు( బ్లడ్ గ్రూప్స్ ) ఐడెంటిఫికేషన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీనివాసరావు,డాక్టర్ నాగేష్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# గండిమైసమ్మ ఫంక్షన్ హాల్ ఎదురుగా.భాగ్యనగర్ గ్యాస్ లీక్

గ్యాస్ లీకేజీతో ఉలిక్కిపడ. శ్రీరామ్ నగర్ కాలనీవాసులు..

భాగ్యనగర్ ఏజెన్సీ నిర్లక్షమే లీకేజీ కారణం అంటూ. స్థానికులు విమర్శలు..

మేడ్చల్, అక్షిత బ్యూరో:

భాగ్యనగర్ గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారుతుంది,గతంలో సూరారం బస్ స్టాప్ దగ్గర రోడ్డు మరమ్మత్తులు జరుగుతుండగా గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగిసి పడిన సంఘటన మరువక ముందే, గండిమైసమ్మ ఫంక్షన్ హాల్ ఎదురుగా. బుధవారం సాయంత్రం కాంట్రాక్టర్ జెసిబి తో డ్రైనేజి పనులు చేస్తుండగా గ్యాస్ పైప్ లైన్ పగిలి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో స్థానికులు భయం ఆందోళనకు గురయ్యారు,అగ్నిమాపక సిబ్బంది సకాలంలో వచ్చి మంటలను అదుపులోకి తేవడంతో పెద్ద ప్రమాదం తప్పింది,సంఘటన స్థలంలో జనం గుమిగూడడంతో స్థానిక పోలీస్ లు,ట్రాఫిక్ పోలీస్ లు సంఘటన స్థలానికి చేరుకొని ఎటువంటి అవాంచనీత సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు,పైప్ లైన్ లీకేజీకి భాగ్యనగర్ గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యమే కారణంగా తెలుస్తుంది,6 మీటర్ల లోతులో వేయాల్సిన పైప్ లైన్ ను మూడున్నర ఫీట్ల లోతులో వేయడం వల్ల డ్రైనేజి పనులు చేస్తున్న సమయంలో పైప్ పగిలి లీకేజీకి అయ్యింది, భాగ్యనగర్ గ్యాస్ సిబ్బంది మరమ్మత్తులు చేశారు.



# బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం

పదవి, అధికారం ఉన్నా లేకపోయినా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం ఎర్రబెల్లి దయాకర్ రావు



అక్షిత న్యూస్ రాయపర్తి

మండల కేంద్రంలోని కుందూరు కృష్ణ రెడ్డి (బాలరాజ్ దొడ్డి) లో బుధవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయివిస్తృత సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఆయుధంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీపై పోరాడి రాబోయే ఎన్నికలలో లలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేద్దాం పార్టీ కష్టకాలంలో ఉన్నపుడు ఉన్న కార్యకర్తలే నిజమైన కార్యకర్తలు, ఇప్పటికి బి ఆర్ ఎస్ పార్టీ పటిష్టంగా ఉన్నది అధికారంలో ఉన్నప్పటి కంటే ఇప్పుడు కార్యకర్తలను చూసుకుని సమయం అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటాను పార్టీ పటిష్టతకు ప్రతీ కార్యకర్త పని చేయాలని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, వివిధ గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# వాడపల్లి వద్ద 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, వాహనం స్వాధీనం

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



అక్రమంగా ఆంధ్ర కు తరలించకపోతున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, బొలెరో వాహనాన్ని,ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు. బుధవారం తెల్లవారుజామున వాడపల్లి సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, ఐదుగురు వ్యక్తులు మహేంద్ర బొలెరో వాహనంలో 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని తెలంగాణ నుండి దాచేపల్లి వైపు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. బియ్యాన్ని, వాహనాన్ని, నిందితులను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ అక్రమ దందాలకు పాల్పడే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# స్టాలిన్ దగ్గర డబ్బు తీసుకోలేదు

సోషల్ మీడియాలో తనపై వస్తున్న పుకార్లపై తీవ్ర స్థాయిలో స్పందించింది తమిళ సోయగం నివేదా పేతురాజ్. ఓ అమ్మాయి జీవితంతో ముడిపడి ఉన్న సమాచారాన్ని పోస్ట్ చేసే ముందు కాస్త మానవత్వంతో వ్యవహరించాలని, ఆ వార్తలు ఎంత వరకు ప్రామాణికమైనవో తెలుసుకోవాలని కోరింది. ఈ మేరకు ట్విట్టర్‌లో సుదీర్ఘమైన పోస్ట్ పెట్టిందీ అమ్మడు. నివేదా పేతురాజ్ ఈ స్థాయిలో రియాక్ట్ కావడానికి ఓ కారణముంది. తమిళనాడు సీఎం కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ఈ భామకు 50కోట్ల రూపాయల విలువైన ఇంటిని బహుమతిగా ఇచ్చాడని సోషల్ మీడియాలో పుకార్లు బయలుదేరాయి. అంతటితో ఆగకుండా సీఎం కుమారుడిని నివేదా పేతురాజ్ డబ్బుల విషయంలో బాగా వాడుకుంటుందని ఆరోపిస్తూ యూ ట్యూబ్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# బాధితుల పక్షం.. నిష

దిల్లీలో పుట్టిన నిష పహుజ చిన్నప్పుడే తల్లిదండ్రులతో కెనడా వెళ్లిపోయారు. అక్కడ స్థిరపడినప్పటికీ, భారతీయ మూలాలను మర్చిపోలేదు. అందరు భారతీయుల్లాగా, చిత్రాల పట్ల తన ప్రేమనూ వదులుకోలేదు. డాక్యుమెంటరీ చిత్రాలకు దర్శకత్వం వహిస్తూ, తన ప్రతిభను చాటుకుంటున్నారు. నిర్భయ ఉదంతం తర్వాత సమాజంలో ఉన్న లైంగిక వివక్ష మీద తను తీసిన 'ద వరల్డ్ బిఫోర్ హర్' డాక్యుమెంటరీ అందరినీ ఆలోచింపజేసింది. మనకు కావల్సింది బలమైన చట్టాలు కాదు, మనసున్న మనుషులు అని దీనిద్వారా నిరూపించింది. నిష మరో డాక్యుమెంటరీ తీస్తున్న సందర్భంలో జార?ండ్‌లో జరిగిన ఓ బాధాకరమైన ఉదంతం గురించి తనకు తెలిసొచ్చింది. ఓ 13 ఏళ్ల రైతుబిడ్డను, ముగ్గురు బంధువులు ఎత్తుకువెళ్లి అత్యాచారం చేసిన ఘటన అది. ఈ విషయాన్ని మర్చిపోమని అందరూ ఆ పేద తండ్రికి సూచించడమే కాకుండా, వాళ్లలో ఒకరికి ఇచ్చి పెండ్లి చేయాలని బలవంతం పెట్టారు కూడా.





# ఎనిమిది స్కెచ్‌లు రెడీ..

రాజమౌళీ సినిమా అంటే ప్రీప్రొడక్షన్ పనులే ఎక్కువగా ఉంటాయి. ప్రతి విషయాన్నీ డీటైల్డ్‌గా రీసెర్చ్ చేసి, పాత్ర స్కెచ్‌లే కాదు, వాళ్లు వాడే ఆయుధాల స్కెచ్‌లూ, వాళ్ల కాస్ట్యూమ్స్‌కి సంబంధించిన స్కెచ్‌లూ, స్టోరీ బోర్డ్.. ఇలా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని ఆయుధాలను సిద్ధం చేసుకొని, అన్ని అనుమానాలనూ నివృత్తి చేసుకొని పూర్తి క్లారిటీతో రంగంలోకి దిగుతారు రాజమౌళి. ఆయన వంద శాతం సక్సెస్‌లో ఉండటానికి కారణం అదే. ప్రస్తుతం మహేశ్‌తో చేయబోయే సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ చకచకా సాగుతున్నది. అమేజాన్ అడవుల నేపథ్యంలో సాగే ట్రెజర్ హంట్ మూవీగా ఈ చిత్రాన్ని రాజమౌళీ తెరకెక్కిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.



# దీపికా తెలుగు డబ్బింగ్?

'కల్కి 2898 ఏడీ' చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమవుతున్నది మంగళూరు సోయగం దీపికా పడుకోన్. నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ మూవీ చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ప్రస్తుతం ఇటలీలో ఓ పాట చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమాలో దీపికా పడుకోన్ పద్మ అనే పాత్రలో నటిస్తున్నదని, కథాగమనంలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే దీపికా పడుకోన్ పాత్ర తాలూకు షూటింగ్ మొత్తం పూర్తయిందని తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా కోసం తెలుగులో సొంతంగా డబ్బింగ్ చెప్పే ప్రయత్నాల్లో ఉందట దీపికా పడుకోన్.

# కోరిన కోరికలు తీర్చే కొడవటూరు సిద్ధేశ్వరుడు....

## ప్రారంభమైన సిద్ధులగుట్ట బ్రహ్మోత్సవాలు....







**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు శ్రీ సిద్ధుల గుట్ట...భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న బచ్చన్నపేట మండలం కొడ వటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు ముస్తా బైంది. నాలుగు రోజులపాటు సిద్ధులగుట్ట పై అంగరంగ వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలు, శివపార్వతుల కల్యాణం, అగ్ని గుండాల ప్రవేశం మొదలగు కార్యక్ర మాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ వర్గాలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఆలయ సమీపంలోని విశాల మైదానంలో నిర్మించిన కల్యాణ మండపంతో పాటు సిద్ధేశ్వ రస్వామి కొలువుదీరిన ఆలయాన్ని సుందరంగా తీర్చిది ద్దారు....బ్రహ్మోత్సవాల నేపథ్యంలో హైదరాబాద్, జన గామ, యాదగిరిగుట్ట, భువనగిరి ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం సిద్ధేశ్వరస్వామి ఆలయానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించింది... అంతేకాకుండా మండల కేంద్రమైన బచ్చన్నపేట నుంచి ఆటోలు నడుస్తాయి. కాగా, ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో చిందం వంశీ తెలిపారు. నిత్య కార్యక్రమాల వివరాలు.. ఫిబ్రవరి 6న ఉదయం గంగపూజ, రుత్విక సన్మానం, శతరుద్రాభిషేకం, మంత్రపుష్పం, మంగళహా రతి, తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలతో ప్రారంభమైంది... మొదట రోజు కావడంతో భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు బ్రహ్మోత్సవాల్లో భాగంగా తమ తమ మొక్కలను బంధుమిత్రులు పిల్లాపాపలతో కొడవలూరు శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు...

### నేటి నుండి సిద్దుల గుట్టలో కార్యక్రమాలు....

7న మహాన్యా సపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, మంగళహా రతి, మంత్రపుష్పం, రుద్రహొమం, శతరుద్రాభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదవినియోగం ఉంటుంది. 8న మహాశివరాత్రి ప్రాతఃకాలము, మహ న్యాసరుద్రాభిషేకము, సామూహిక రుద్రాభిషేకం, దిష్టి కుంభం, శ్రీ భద్రకాళి వీరభద్రేశ్వరస్వామి ఆహ్వానం( బియ్యం సుంకు), రాత్రి 7.01 గంటలకు శివపార్వతుల కల్యాణం, రాత్రి లింగోద్భవకాల పూజ, అగ్నిగుండ ప్రజ్వ లన, భద్రకాళ పూజ ఉంటుంంది.. 9న తెల్లవారు జామున 5 గంటలకు అష్టదిక్పాల పూజ, బలిహరణ, అగ్ని పూజ, అగ్నిగుండ ప్రవేశం..., ఉదయం 8గంటలకు గెల్పు ఆశీర్వాదమువంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని ఉత్సవ కమిటీ అధ్యక్షులు గాలి కృష్ణ, ఈవో చిందం వంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయలు తెలిపారు...

### బ్రహ్మోత్సవాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దు కఠిన చర్యలు తప్పవు...

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల విషయంలో జనగామ జిల్లా డిసిపి ఏసిపి నర్మెట సీఐ బచ్చన్నపేట ఎస్సైలు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి మహాశివరాత్రి జాతర ప్రాంతాల్లో ఎవరు మద్యం సేవించిన రాశి డ్రైవింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి డివిజన్ పాపారాయుడు నగర్ లోని అశోక్ గార్డెన్ లో నారాయణ ముత్యాలు కుమారుడు వినోద్ విహొద్య వివాహ శుభ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించిన హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు. ఈ సందర్భంగా హనుమాన్ నగర్ అధ్యక్షులు విఠల్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో దేవ భూషణం,టీ.నర్సింలు,ఏక్ నాథ్ దున్గే,ఎర్రన్న,రాములు,విఠల్,వీరేష్, నరసింహారెడ్డి,బంధుమిత్రులు, కాలనీవాసులు,నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మా చెరువుకి ఫీడర్ ఛానల్ నిర్మించండి.



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

బుధవారం రోజు అబ్బిరెడ్డిగూడెం గ్రామ శివారులోని చాపల చెరువు ని రైతులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ మాట్లాడుతూ చెరువులో నీరు లేకుండా వెళ్ళిపోయి నేర్రలు పాయటం మూలాన సుమారు నాలుగు గ్రామాల చాలా ఇబ్బందిగా ఉంది అన్నారు. సాగర్ ఎడమ కాల ద్వారా ఈ చెరువుకు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేసి చెరువు నింపినట్లైతే అప్పన్నపేట, అబ్బిరెడ్డిగూడెం, సుభాష్ నగర్, లక్ష్మీపురం నాలుగు గ్రామాలకు సంబంధించి తాగునీరు ఉపయోగపడుతుందని యాకూబ్ అన్నారు. ఈ చెరువు వెనకాల 165 ఎకరాల విస్తీర్ణం ఉన్నది. విస్తీర్ణం కూడా రెండు కార్లు పంట పండటానికి ఉపయోగపడేటట్టుగా ఈ చెరుని సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలని ఈ చెరువు నింపట%శీ% వలన పశువులకి వ్యవసాయానికి తోపాటు చెరువులో చేపలు పెంచడం వలన గ్రామపంచాయతీకి కొంత ఆదాయం రూపం లో ఉపయోగపడుతుందని అన్నారు. వెంటనే ఈ చెరువుకి ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలని త్వరలో భారీ నీటి పారుధాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలవనున్నట్లు యాకోబు తెలిపారు. తాగు సాగునీరుతో పాటు కోదాడ మిర్యాలగూడ హైవే రోడ్డు కి పావు కిలోమీటర్ దూరం మాత్రమే ఉన్నది. ప్రమాదాలు సంభవించినప్పుడు ఫైర్ ఇంజన్లు వాటర్ వాడుకోవటం కూడా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవవరం వెంకటరెడ్డి, గాదె మల్లారెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి, నంద్యాల రామ్ రెడ్డి, అమీర పోయిన వీరయ్య, సంద్ర బాలయ్య, చల్ల నాగయ్య, నంద్యాల రామ్ రెడ్డి, చిత్తలచెరువు సీతారాములు, నంద్యాల వీరారెడ్డి, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో నూతన భూగర్భడ్రైనేజ్ పైప్ లైన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

బదవారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ ఫేస్ 1 బాలాజీ అపార్ట్మెంట్ వద్ద తరచూ భూగర్భ డ్రైనేజ్ పొంగి ఇబ్బందికరంగా ఉందని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి బి యన్ రెడ్డి నగర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి సమాచారం ఇవ్వడంతో అట్టి భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ను జలమండలి మేనేజర్ సిరివెన్నెల మరియు భవ్య రెడ్డి తో కలిసి పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జలమండలి సూపర్వైజర్ జయసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.



# అక్షిత న్యూస్...... .ఎఫెక్ట్


- రామన్నపేటలో ట్రాఫిక్ సమస్య పై..... ప్రత్యేక కథనం
- ట్విట్టర్(ఎక్స్) ద్వారా రాచకొండ కమిషనర్ కి పోస్ట్
- స్పందించిన రాచకొండ కమిషనర్
- రంగంలోకి ట్రాఫిక్ పోలీసులు
- వాహనాలు తనిఖీలు, ట్రాఫిక్ లేకుండా చర్యలు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలో ప్రధాన రహదారి తో పాటు సుభాష్ సెంటర్ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా అస్తవస్తంగా పార్కింగ్ చేయడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం పై అక్షిత న్యూస్ లో వారం కిందట ప్రత్యేక కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. దీనిపై ట్విట్టర్ (ఎక్స్) ద్వారా రాచకొండ పోలీస్ కమిషనర్ కి మరియు సంబంధిత అధికారులకు పోస్ట్ చేయగా వెంటనే పోలీస్ యంత్రాగం స్పందించి ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి, రోడ్డుకి ఇరువైపుల వాహనాలు నిలుపకుండా హెచ్చరికలు జారీ చేసి, వాహనాలు తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం సమయంలో కూడా పోలీస్ సిబ్బంది ఇబ్బందులు కలిగించే విధంగా పార్కింగ్ చేసిన వాహన దారులకి సలహా సూచనలు ఇస్తూ ట్రాఫిక్ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయం పై స్థానిక ప్రజానీకం ధన్యవాదాలు తెలియజేశారు.




People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
28 Feb 2024 - Page 3

అస్తవ్యస్త పార్కింగ్.. అవస్థలు పడుతున్న ప్రజానీకం..!



## అనారోగ్యంతో ఇమామ్ సాబ్ మృతి



**చేర్యాల,మార్చి 6 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని కాశ గుడిసెల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు ఎక్రమదీన్ వారి తండ్రి హిమామ్ సాబ్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందినారు. మరణించిన విషయం తెలిసిన వెంటనే చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ఏ సి ఎస్ డైరెక్టర్ కొమ్ము రవి కాశ గుడిసెల గ్రామానికి చేరుకొని, మృతుని కుటుంబాన్ని పరామర్శించి,కాంగ్రెస్ పార్టీ మృతుని కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఆకునూరు గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఎండి హైమద్, కౌన్సిలర్ ముస్తాల తార యాదగిరి, నాయకులు గుడేపు మహేష్,భూమని బాలరాజు కమల్,షరీఫ్,హుస్సేన్, వెంకటేష్ , నరేష్ ఉన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను ప్రోత్సహించాలని కోరిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

బుధవారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ లో నూతన శ్రీ వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్ ను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సాహెబ్ నగర్ లో చక్కని స్కూల్ ప్రారంభించడం సంతోషకరంగా ఉందని. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని. విద్యార్థులకు చిన్నతనం నుంచే క్రమశిక్షణ మరియు క్రీడలలో రాణించాలని. తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా చదువుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ సుశీల్ వర్మ, స్కూల్ బిల్డింగ్ ఓనర్ జంగారెడ్డి, ఉమేష్ కుమార్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,సీనియర్ నాయకులు రవిశంకర్, వెంకట్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

నరేంద్ర మోడీ మహిళలకు సాధికారత కల్పించారు..



వార్త 7లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

గురువారం, 7 మార్చి 2024 | పేజీలు : 8




వార్త 2లో

# రైతులకు ఆపన్న హస్తం రైతు నేస్తం

## ఇక రైతులతో ముఖాముఖి సీఎం రేవంత్ రెడ్డి

ప్రభుత్వమే రైతుల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు "రైతు నేస్తం" పేరున వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా సాంకేతిక పరిజ్ఞా నాన్ని అందించే విధానాన్ని ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే వీడియో కాన్ఫరెన్స్ పద్ధతిని రైతు నేస్తం కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా ప్రారంభించారు



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న టీఆర్ఎస్ కార్పొరేటర్

వార్త 8లో



## క్యాంపు ప్రధాన రహదారిపై వీధి లైట్లు ఏర్పాటు చేయాలి

వార్త 8లో



## ఉచిత గుండె వ్యాధుల వైద్య శిబిరం

వార్త 2లో

# దరఖాస్తుల సవరణకు సేవా కేంద్రాలు

## కలెక్టర్ హరి చందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజా పాలన సేవా కేంద్రాలలో లబ్ధిదారుల దరఖాస్తులలో సవరణలను జాగ్రత్తగా చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన అన్నారు. బుధవారం ఆమె తిప్పర్తి మండల కేంద్రంలోని...మిగతా 2లో





## మోత్కూరు మున్సిపల్ చైర్మన్‌ను అభినందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

వార్త 8లో

# హామీలను పక్కాగా అమలు చేస్తాం.. మంత్రి సీతక్క

**ములుగు, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికలలో ఇచ్చిన 6 హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సఫారీ కాలనీలో గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు జీరో బిల్ అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని, ఇప్పటికీ నాలుగు హామీలను అమలు చేశామని,త్వరలో మరో రెండు హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం అవలంబించిన ఆర్థిక విధానం వల్ల మన ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిందని, దానిని సరిచేస్తూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఎస్ ఈ మల్చూర్, డిఈ నాగేశ్వర రావు, ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సంధ్యను పరామర్శించిన కెఎస్ఆర్





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఇటీవల మృతి చెందిన నవ్య ప్రింటర్స్ అధినేత ఆర్.రామక్రిష్ణా రెడ్డి సహచరి, పివోడబ్ల్యూ అధ్యక్షురాలు వి.సంధ్యను తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి బుధవారం సాయంత్రం హిమాయత్ నగర్ లోని ఆమె నివాసంలో పరామర్శించారు. ప్రజాస్వామికవాది, సౌమ్యుడు ఆర్.కె.ఆర్ మృతి పట్ల ఆయన విచారం వ్యక్తం చేస్తూ, సంధ్యను ఓదార్చారు. శ్రీనివాస్ రెడ్డితో పాటు టీయుడబ్ల్యూజే నేతకె.విరాహత్ అలీ, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగ శంకర్ గౌడ్ లు సంధ్యను పరామర్శించారు.

# నేడు ఖమ్మం కు కేటీఆర్, నామ

## -పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎంపీ నామ





ఖమ్మం/అక్షిత బ్యూరో :

బీఆర్ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తో కలిసి ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 10 గంటలకు మామిళ్ల గూడెంలోని వీవీసీ ఫంక్షన్ హాలులో ఖమ్మం పార్లమెంట్ కు సంబంధించిన ఏడు నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్తో కలిసి నామ పాల్గొంటారు.అలాగే సాయంత్రం 4.30 గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్ లోని గాయత్రి గ్రౌండ్ లో జరిగే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభినందన కృతజ్ఞత సభలోను స్థానికంగా జరిగే పలు కార్యక్రమాల్లో నామ నాగేశ్వరరావు పాల్గొంటారు.ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బండి పార్థసారధి రెడ్డి ఎమ్మెల్సీ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూధన్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్ని నియోజకవర్గాలకు చెందిన పార్టీ ప్రజాప్రతి నిధులు నాయకులు కార్యకర్తలు హాజరయ్యే ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం నగరం ఎన్ఎస్పి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో ఎంత మంది విద్యార్ధులను కేటాయించినది హాజరయిన విద్యార్ధులు వివరాలను తెలుసుకున్నారు. విద్యర్ధుల హాల్టికెట్తో పోల్చి చూశారు.వేసవి దృష్ట్యా త్రాగునీరు విద్యుత్ నిరంతరాయంగా ఉండేలా చూడాలన్నారు.సిట్టింగ్ స్క్వాడ్ ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి లోనికి అనుమతించాలని సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రాతా సిబ్బందిని ఆదేశించారు.ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ అధికారులు తదితరులు ఉన్నారు.



# అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పని చేస్తాం

## కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గ బిఎస్పి ఇన్చార్జ్ నర్మదకిష్టప్ప


కోడంగల్,అక్షిత ప్రతినిధి:

కొడంగల్ నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ కొడంగల్ పక్షాన సంపూర్ణంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేసేందుకు బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వాగతిస్తున్నట్లు కోడంగల్ నియోజకవర్గం బిఎస్పి ఇన్చార్జి నర్మదా కిష్టప్ప ఓ ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో పార్టీ బలోపేతం లక్ష్యంగా ఆశ సాధన కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.




# బాలానగర్ కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై జోనల్ కమిషనర్ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు.!? యుగంధర్ రెడ్డి.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:





బాలానగర్ కార్పొరేటర్ మరియు ఆయన అనుచరులకు చెందిన అక్రమ నిర్మాణాలపై పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్న చర్యలకు కూకట్ పల్లి జిహెచ్ఎంసి అధికారులు ఎందుకు జంకుతున్నారో అర్థం కావట్లేదు.! ఇటీవల బాలానగర్ కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై కూకట్ పల్లి కాంగ్రెస్ ఏ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఫిర్యాదు చెయ్యడం జరిగింది.దీనిపై స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు,డిప్యూటీ కమిషనర్ నోటీసులు,షోకాస్ నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్స్ ఇచ్చిన కార్పొరేటర్ జవాబు ఇచ్చిన దాఖలాలు లేవు.దీనితో %ఖజ చీశీ:1093/పూా/జ-24/ఖ్గా%/జిహెచ్ఎంసి సంబంధిత డేమోలేషన్ నోడల్ అధికారి రమేష్ కి ఉత్తర్వులు అందడం జరిగింది. ఇగ అప్పటినుండి నోడల్ అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు పరోక్షంగా కార్పొరేటర్ కు సహాయ సహకారాలు అందిస్తున్నారని అనిపిస్తుంది.చివరికి జోనల్ కమిషనర్ ని ఎన్నిసార్లు కలిసి నేరుగా ఫిర్యాదు చేసిన,ఆర్డర్స్ ఇచ్చిన అధికారులు అమలు పరచట్లేరు. కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోతే తొందర్లోనే హైకోర్టును ఆశ్రమిస్తామని యుగంధర్ రెడ్డి అన్నారు.

# త్వరలో నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ వేసే విధంగా సంబంధిత అధికారులను కోరిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి

గురువారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ ఫేస్ 1 బాలాజీ అపార్ట్మెంట్ వద్ద తరచూ భూగర్భ డ్రైనేజ్ పొంగి ఇబ్బందికరంగా ఉందని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి బి యన్ రెడ్డి నగర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి సమాచారం ఇవ్వడంతో అట్టి భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ను జలమండలి మేనేజర్ సిరివెన్నెల మరియు భవ్య రెడ్డి తో కలిసి పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జలమండలి సూపర్వైజర్ జయసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.



# మహిళ సాధికారత కోసం పాటు పడే మహెూన్నత వ్యక్తి మోదీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**





మహిళ సాధికారత కోసం పాటు పడే మహెూన్నత వ్యక్తి మోదీ అని బిజేపి రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. నిన్న నేలకొండపల్లిలో పాలేరు అసెంబ్లీ నారి శక్తి వందన్ కన్వీనర్ అనంతు ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన నారిశక్తి వందన్ సమావేశనికి ఇంత పెద్దఎత్తున హాజరైనారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయ రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకులు డా. గోంగూర వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిలు కళ్లెం విజయ రెడ్డి లు హాజరై మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి చెందాలంటే మహిళా శక్తికి రాబోయే రోజులలో ఎక్కువ అవకాశాలు కల్పించాలని భాజపా ప్రభుత్వ కృషి వల్ల నేడు దేశంలోని ప్రతి రంగంలోనూ మహిళలకు కొత్త దారులు ఏర్పడుతున్నాయని మన ప్రియతమ నరేంద్రమోడీ అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో బీజేపీ ప్రభుత్వం మహిళలకు 33%రిజర్వేషన్లు అమలు చెయ్యడం జరిగింది అని అన్నారు. ఈ మహిళ బిల్లు 2028 సం"ఎన్నికల వరకు అమలవుతుందని అన్నారు. ఈ బిల్ పాస్ కావడం వల్ల మహిళలకు సమాజంలో అన్ని రంగాలలో అత్యున్నత గౌరవం దక్కుతుంది అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు. వికసిత్ భారత్ లో మన మాతృమూర్తులు ఒక స్థంభం లాంటి వారు భారతదేశం అభివృద్ధి చెందాలంటే మహిళా శక్తికి రాబోయే రోజులలో ఎక్కువ అవకాశాలు కల్పించాలని భాజపా ప్రభుత్వ కృషి వల్ల నేడు దేశంలోని ప్రతి రంగంలోనూ మహిళలకు కొత్త దారులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సేవ కార్యక్రమాలు చేస్తున్న కొంతమంది మహిళలను శాలువతో బీజేపీ మహిళ మోర్చా రాష్ట్ర కార్యదర్శి. మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన రమణ సన్మానించారు. జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ బీజేపీ మండల అధ్యక్షులు మన్నె కృష్ణరావు జిల్లా నాయకులు కోటి హనుమంతరావు మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ రాష్ట్ర నాయకులు షేక్ షర్ఫుద్దీన్ సయ్యద్ మోహినూద్దీన్ బాజా రామకృష్ణ మీగడ గోపి నాగరాజు చల్ల మల్లేష్ కాసాని ఉదయ్ బాజా రామకృష్ణ గాంధీ నాగుల్ మీరా తాటికొండ సరిత బండి పుల్లమ్మ సూరిగానలక్ష్మి గుండు బుజ్జి మొక్క మంగమ్మ మరియమ్మ రావేలు సుహాసిని నాగమణి అంజమ్మ శాంతయ్య గురుస్వామి రవి సునీత మరియు మహిళలు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి అన్వేష్ చింతల ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్ సహకారంతో తెలంగాణ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కొత్తగూడెం లో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా కబడ్డీ, ఖో ఖో టగ్ ఆఫ్ వార్ వాలీబాల్ ఆటలను ఆడించారు. గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాహశీల్దార్ పుల్లయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సహకరించిన కాలేజీ ప్రిన్సిపల్ రాజేశ్వరి కి అధ్యాపకులు అనురాధ సునీత యశోద శ్వేత కి కాలేజ్ యాజమాన్యానికి నెహ్రూ యువ కేంద్ర తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎన్ వైకే వాలంటీర్ గాదే మనశ్విని కడారి ఉష పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న పాలమూరు కల విపంచి నాటక ప్రదర్శన.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**





మన్యం కొండ వెంకటేశ్వర స్వామి బ్రాహ్మోత్సవాల సందర్భంగా పౌరాణిక పద్యానాటకం ఎంతగానో ఆకట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతిక సంస్థ సౌజన్యం తో పాలమూరు కల విపంచి ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన చేశారు. పౌరాణిక చారిత్రాత్మక ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కాలంలో నాటకాలను ప్రదర్శించడం, వాటికి ఆదరణ పొదడం ఎంతగనో హర్షానీయమని నిర్వాహకులు అన్నారు. నాటకాన్ని నంది అవార్డు గ్రహీతలు పాత్ర దారులుగా వారి నటనతో అందరిని ఆకట్టుకున్నారు. పల్లెటి కులాశేఖర్ రచించిన తెరు బజారు కు గుంపల సుదర్శన్ దర్శకత్వం వహించారు. నాటకంలో వెంకటేశ్వర స్వామిగా బాబు రాజు, హనుమాన్ దాసుగా సుదర్శన్, కృష్ణమాంబగా సురబి వెంగమాంబ, హాస్య నటుడుగా రాజు, వెంకయ్య గరుడ అవార్డు గ్రహిత నారాయణ స్వామి లు పోషించి మెప్పించారు. కార్యక్రమం లో ఆలయ వంశ పర ధర్మకర్తలు అలహారి మధుసూదన్, ఆలయ ఈవో , వేద పండితులు పాల్గొని నటులను సత్కరించారు.

# నూతనంగా ప్రారంభిస్తున్నటువంటి వృద్ధుల ఆశ్రమం పరిశీలన....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు, జిల్లాలోని పసరమట్ల రోడ్డు నందు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వృద్ధాశ్రమాన్ని (రుద్రమ దేవి ఓల్డ్ ఏజ్ హెూం సొసైటీని) అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమం వసతులు, ప్రారంభోత్సవ ఏర్పాట్ల గురించి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. మార్చి 7న తెలంగాణ రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణం, రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మరియు స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, కోమటిరెడ్డి రాజగోపాల్, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ ఈ హెూంను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు డిపార్ట్మెంట్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్ విత్ డిసేబులిటీస్, సీనియర్ సిటిజన్స్ అండ్ ట్రాన్స్జెండర్స్ కార్యాలయం నుంచి వచ్చిన డైరెక్టర్ శైలజ, ఏడీ రాజేందర్ జిల్లా కలెక్టర్ తో వృద్ధాశ్రమం ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యుఓ జె. జయంతి, తదితరులు పాల్గొన్నారు.



# కెపిహెచ్బి కాలనీలో హర్ బ్యూటీ పార్లర్ ప్రారంభం...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి 3వ రోడ్డులో ఏర్పాటుచేసిన "హర్ బ్యూటీ పార్లర్ "ను కూకట్పల్లి నియోజకవర్గం డి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా స్థానిక బాలాజీ నగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాలబాబురావు, డి ఆర్ ఎస్ నాయకులు పాతూరు గోపి, రాజేష్ రాయ్, శ్రీనివాసరాజు, పిడికిటి గోపాల్ చౌదరి, దినేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన అతిధులకు బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు శ్రీమతి రూపా దేవి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన తొర్రూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి

## వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి పొత్తు పెట్టుకుంటాయి - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**అక్షిత న్యూస్ రాయపర్తి (తొర్రూరు)**

తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి, బిజ్జాల మాధవి, ముఖ్య నాయకులు దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, యూత్ నాయకులు దొంగరి ఉపేందర్ లతోపాటు పలువురు బుధవారం నాడు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల సమక్షంలో పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తగా చేరిన వారికి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ పతనం కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ కు బిఆర్ఎస్ పోటీ కాదని, కేవలం బిజెపి పార్టీనే కాంగ్రెస్ పార్టీకి పోటీ అని అన్నారు. కాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కనబడకుండా పోతుందని బిఆర్ఎస్ బిజెపి పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వస్తాయని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త అని చూడకుండా అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పిస్తామన్నారు. త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 50 వేల మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ భూసాని రాము, కాంగ్రెస్ నాయకులు విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, ప్రసాద్ రెడ్డి, అచ్చిరెడ్డి, హనుమాండ్ల నరేందర్ రెడ్డి, బిక్షం గౌడ్, శ్రావణ్ కుమార్, వరప్రసాద్ కిషన్ యాదవ్, రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ లేని వారిపై కఠిన చర్యలు తప్పవు: తుర్కాయంజల్ మున్సిపల్ కమిషనర్ బి .సత్యనారాయణ రెడ్డి



**అక్షిత ప్రతినిధి తుర్కాయంజల్:**

తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని వ్యాపారస్తులంతా , వ్యాపార లైసెన్స్ తీసుకొని పుర అభివృద్ధికి సహకరించాలని కోరారు. వ్యాపార లైసెన్స్ తీసుకొని షాపులపై జరిమానాలు విధిస్తామన్నారు. 2023 - 2024 సంవత్సరంలో లైసెన్సులు తీసుకున్న వారు 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ముందస్తుగా, అనగా మార్చి 31 లోపు తీసుకోవాలన్నారు లేనియెడల 25% పెనాల్టీ విధించడం జరుగుతుందని తెలిపారు. పురఅభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసి రావాలని సకాలంలో ఇంటి పన్నులు, వ్యాపార లైసెన్స్ ఫీజులు చెల్లించాలన్నారు .ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి ,శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఈఈ హరీష్, భానుమతి, రోజా పాల్గొన్నారు.

# నూతన సీఐ, ఎస్ఐ లని కలిసిన కన్నెకంటి వెంకటేశ్వరా చారి



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామన్నపేట సీఐ గా వెంకటేశ్వర్లు ఎస్ఐ గా మల్లయ్య లని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ ఎంపిటిసి సింగల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరా చారి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము యాదయ్య సిందం లింగయ్య సుర్వీ హరిబాబు యాదాసు లక్ష్మణ్ పాల్గొన్నారు.



# ప్రాథమిక విద్యార్థి దశ నుండే మానవ విలువలు నేర్పించాలి




**వరంగల్, అక్షిత బ్యూరో:**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కరీమాబాద్ లో లయన్స్ క్విస్ట్ ఇంప్లిమెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిగా లయన్స్ క్లబ్ ఇంటర్నేష నల్ సెకండీ వైస్ డిస్ట్రక్ట్ 320 ఎఫ్ గవర్నర్ డా,కే చంద్రశేఖర్ ఆర్య, హజరై మాట్లాదారు బాలబాలికల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తియడానికి ప్రతి ఉపాధ్యాయడు నిరంతరం కృషి చేయాలన్నారు. బాల్య దశలో ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు కుటుంబ విలువలు, మానవతా విలువలు నిరంతరం తెలియపర్చాలన్నారు. శాస్త్రీయ దృక్పధాన్ని నిత్యజీవితంలో అల వర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్ మార్గం.ప్రభాకర్, లయన్ ప్రకాశ్, జాతియ యువజన అవార్డు గ్రహీత మండల, పరశురాములు, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు కుమారుడి వివాహా ఆహ్వాన పత్రికను అందజేసిన ఎంపీ నామ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఈ నెల 15 న జరిగే తన రెండో కుమారుడు భవ్య తేజ - శేష మన్షో జ్యోతి ల వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం హైదరాబాద్ లో మాజీ సీఎం కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రువర్యులు కేటీఆర్ తన్నీరు హరీష్ రావు లను వారి వారి స్వగృహాల్లో వ్యక్తిగతంగా కలిసి వివాహా మహెూత్సవ పత్రికను అందజేసి ఆహ్వానించారు. కుటుంబ సమేతంగా వచ్చి కొత్త జంటను దీవించాలని నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా వారిని కోరారు. నామ వెంట వారిద్దరి కుమారులు నామ పృద్వీ తేజ నామ భవ్య తేజ ఉన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యమే ప్రజల పాలిట శాపంగా మారింది..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గ్రేటర్ హైదరాబాద్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ నాయకులు చేసిన ధర్నాను శుద్ధి చేసే విధంగా పసుపు నీళ్లతో శుద్ధి చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి.విజయ రెడ్డి ,మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియోద్దీన్ ,కాంగ్రెస్ పార్టీ జి.హెచ్.ఎమ్.సి ఫ్లోర్ లీడర్ రాజశేఖర రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ శ్రీమతి.బొంతు శ్రీదేవి ,రెహ్మత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్ రెడ్డి అనంతరం పసుపునీళ్ళతో కడిగి ముగ్గులు వేసిన మహిళ కార్పొరేటర్లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే విధంగా 2007లో తీసుకువచ్చిన జి.ఓ వల్ల గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 50 వేల అప్లికేషన్లు ఉన్నాయని, 2015లో నూతన తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు లక్ష యాభై వేల అప్లికేషన్లు ఉన్నాయని,2020 లో 25లక్షల అప్లికేషన్లను వచ్చిన వాటిని పరిష్కరించకుండా పెండింగులో పెట్టి ఈరోజు ప్రజలను తప్పుదోవ పాటించేవిధంగా ధర్నాలు చేయడం దయ్యాలు నీతులు వల్లించినట్టు ఉందని అన్నారు. లిగ్రేటర్



హైదరాబాద్ లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను ప్రజలకు తెలియచేసే విధంగా వాటిని ప్రక్షాళన దిశగా మా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ శాఖమంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు నేతృత్వంలో ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బేడబుడగ జంగాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి - రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిడుగొండ రామచంద్రు

**వేములపల్లి అక్షితప్రతినిధి:**



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 6లక్షల ఓట్లు కలిగిన బేడబుడగజంగాల సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బేడబుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిడుగొండ రామచంద్రు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూఆర్థికంగా, వెనుకబడిన బేడ బుడగ జంగాలకుప్రభుత్వముఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి పక్కాఇళ్లను కట్టించాలని, పేద కుటుంబాలకు మూడెకరాల భూమినిపంపిణీచేయాలన్నారు.ఎస్సీరిజర్వేషన్లనుఏబిసిడిలుగావర్గీకరించిఉపకులాలన్నింటికీసామాజికన్యాయంకల్పించాలన్నారు. బేడబుడగ జంగాలు విద్యా,ఉద్యోగ,ఉపాధి, ఆర్థిక,రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బేడ బుడగ జంగాలకు రాజకీయాల్లో సైతం రాణించేందుకు ప్రత్యేక రిజర్వేషన్లుకల్పించాలనిఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ తమ బ్రతుకులు మాత్రం మారడం లేదని బేడ బుడిగ జంగాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.

# బాధిత కుటుంబానికి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**ములుగు, అక్షిత ప్రతినిధి :**



మంగపేట మండలం శనిగకుంట గ్రామంలో ఆదివారం మధ్యాహ్న సమయంలో పెద్దల రజిత,దేవేందర్ లకు చెందిన గడ్డి ఇల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయి సర్వం కోల్పోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబానికి ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారులు సయ్యద్ బాబ, జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్,కార్యదర్శి ఆత్మకురి సతీశ్, కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్ రమేష్ లు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న కలలను వెనక్కి తీయడానికి నా వంతు కృషి చేస్తా సి ఎల్

**- లక్ష్మీ నరసింహ స్వామి స్టేజి నాటకానికి 10000 రూపాయలు విరాళం అందజేసిన మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్**

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి :**

శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల శుభ సందర్భంగా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జీవిత చరిత్ర స్టేజి నాటకం 3రోజులపాటు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలను ప్రోత్సహిస్తూ 10000 వేల రూపాయలు విరాళం అందజేశారు ఇంక ముందు ముందు కూడా ఇలాంటి నైపుణ్యాలకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడు కొనసాగిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,నిర్వాహకులు నారాయణ ,ఎంపీటీసి అంబాజీ ,మాజీ సర్పంచ్ బాలకృష్ణ ,మాజీ ఉపసర్పంచ్ అజీజ్ ,విష్ణువర్ధన్ యాదవ్ ,పెంటయ్య గౌడ్ శ్రీరామ్ ,లింగం, కృష్ణయ్య విజయ్ గోవర్ధన్ గౌడ్,శేఖర్, శ్రీకాంత్ ,మల్లేష్, యాదయ్య, పాండు,బాలస్వామి ,శ్రీ ను కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన కార్పొరేటర్లు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న టిఆర్ఎస్ కార్పొరేటర్లు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరారు వారితో పాటు డివిజన్ల అధ్యక్షులు వివిధ హోదాలో టిఆర్ఎస్ లో పనిచేసిన నాయకులు కార్యకర్తలు స్థానిక తూర్పు శాసనసభ్యురాలు రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మాత్యులు కొండ సురేఖ మాజీ ఎమ్మెల్సీ మురళి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.వారికి ముఖ్యమంత్రి స్వాగతం పలికారు.పార్టీ అబివృద్ధికి ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన దరిమెల డివిజన్లు అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న ప్రజాకర్షణ పథకాలు ప్రజా సంక్షేమం అభివృద్ధి రాష్ట్ర మంత్రివర్యులు కొండ సురేఖ మురళి చేపడుతున్న ప్రజా సంక్షేమం అభివృద్ధి పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. డివిజన్లో అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు.



# పిల్లలమర్రి లో ఘనంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

**సూర్యాపేట / అక్షిత ప్రతినిధి:**

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి కాకతీయుల నాటి ఎరకేశ్వర స్వామి దేవాలయంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిసాయి. అర్చకులు పులి హరిప్రసాద శర్మ ఆధ్వర్యంలో ఈ నెల 4న ప్రారంభమైన ఉత్సవాలు అభిషేకాలు, ప్రతిష్ట విగ్రహాల ఊరేగింపుతో పాటు భక్తి శ్రద్ధలతో యంత్రం, మూర్తి ప్రతిష్ట, దిష్టి కుంభం, పూర్ణాహుతి కార్యక్రమాలతో ముగిసాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాకేష్ గౌడ్-



సుశ్మ, కనకసుబ్రమణ్య శ్రీనివాసశర్మ-లక్ష్మి, చుండి కేశవరెడ్డి-రమాదేవి, మాటూరి గోపాలకృష్ణ-రాధ దంపతులతో పాటు పలువురి దాతల సహకారంతో ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు నందీశ్వర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కొట్ల సైదులు, కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, డైరెక్టర్లు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ మహిళలకు సాధికారత కల్పించారు..

## రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**



కొండాపూర్ మసీదు బండలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల 'శక్తి వందన్' సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్ , చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ , మహిళ మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులను, విభిన్న రంగాల్లో రాణిస్తున్న మహిళా మూర్తులను సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొత్త పార్లమెంట్ హౌస్‌లో నారీ శక్తి వందన్ అధినియం లేదా మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టారన్నారు. అత్యంత ముఖ్యమైన, శక్తివంతమైన మంత్రిత్వ శాఖలను మహిళలు కలిగి ఉన్నారన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆయన మంత్రి వర్గంలో ఉన్నారన్నారు. ఆమె గతంలో రక్షణ మంత్రిగా కూడా పని చేశారన్నారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ స్మృతి ఇరానీ నిర్వహిస్తున్నారని చెప్పారు. పదకొండు మంది మహిళా మంత్రులు ఉన్నారని తెలిపారు, ఏ ప్రభుత్వం దగ్గర అయినా, ఏ ప్రధానమంత్రి దగ్గర అయినా ఇంత పెద్ద ఎత్తున మహిళా మంత్రుల బృందం లేదన్నారు, రాబోయే 25 ఏళ్లలో నాలుగు జనాభా ప్రవాహాలను అభివృద్ధి చేయాలని ప్రధాన మంత్రి తీర్మానం చేశారన్నారు. దీనిని కర్తవ్య కాలం అని పిలుస్తారన్నారు. జనాభాలో 50 శాతం మంది మహిళలు ఉన్నారన్నారు. ప్రపంచంలోని 65 శాతం యువ జనాభాతో భారతదేశాన్ని యువ దేశంగా మార్చారన్నారు, కిసాన్ సమ్మాన్ నిధి కింద 21 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలలో ఆరు వేలు చొప్పున జమ చేశారన్నారు, మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు ఉన్నాయన్నారు, మోడీ దార్శనికతలో మహిళలకు నాయకత్వం వహించే శక్తిని ఇవ్వడం అన్నారు. మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని ఆయన ఆకాంక్షిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి భారత్‌ను నెంబర్ వన్ దేశంగా మార్చాలని ప్రధాని మోదీ సంకల్పించారన్నారు. మహిళల ప్రమేయం, సాధికారత లేకుండా భారతదేశం పురోగమించదని ఆయన బలంగా విశ్వసిస్తున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ మోదీ వేగంగా దేశాభివృద్ధి చెందాలంటే రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి అని నమ్మే వ్యక్తి అని అన్నారు, ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై వివక్ష చూపలేదన్నారు. ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధి పనులకు సమాన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రంగా ఉన్నప్పటికీ, టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటును ప్రకటించిన ఏడు రాష్ట్రాలలో తెలంగాణ ఒకటన్నారు. అనేక కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడం ద్వారా దేశ అభివృద్ధిని కొనసాగిస్తున్నారని తెలిపారు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మహిళలకు నాయకత్వం వహించే అవకాశం కల్పించాలన్నారు, అందరూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తారని వారికి మహిళలు అప్పుడే గుర్తుకు వస్తారని కానీ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడగకుండానే మహిళలకు సాధికారత కల్పించారని కొనియాడారు,దేశాభివృద్ధి లో మహిళలు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి , ప్రధాన కార్యదర్శి సమతా , రాష్ట్ర కార్యదర్శి సాహు శ్రీలత , రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు మరియు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పెండింగులో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలి..

**వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పెండింగులో ఉన్న మంజీర పైప్ లైన్ పనులను మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ పనులను మంజూరు చేయాలని, మియపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ నూతన పనులు,హాఫీజ్ పెట్ ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు మంజీర రోడ్డులో చేప్పట్టిన పైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి ఎం.డి సుదర్శన్ రెడ్డి ని కలిసి వినతిపత్రాన్ని అందించారు.. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తూ,మౌళిక వసతులు కల్పనకు పెద్దపిట వేస్తామని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకు ండా,ప్రజలకు సౌకర్యవంతమైన,మెరుగైన జీవన విధానాన్ని,సౌకర్యం కల్పించడం కోసం తమ శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శ కంలో, మున్సిపల్ శాఖమంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు దిశనిర్దేశంలో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపట్టడం జరుగుతుందని,మంజీర పైప్ లైన్ పనులతో ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపేవిధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చెప్పటడం జరుగుతుందని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.. బుధవారం రోజు హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి ఎం.డి సుదర్శన్ రెడ్డి ని కలిసి మియపూర్,హాఫీజ్ పెట్,మాదాపూర్, గచ్చిబౌలి, అల్విన్ కాలనీ,వివేకానంద నగర్,హైదరనగర్, కూకట్పల్లి, లింగంపల్లి,కొండాపూర్ డివిజన్ పరిధిలో నూతన పనులకు ఎస్టిమేషన్లు సిద్ధం చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు..

# ఎల్ఆర్ఎస్ ఉచితంగా ఇవ్వాలి- మా ప్రభుత్వంలో తప్పు అన్నది నేడు ఎలా రైట్ అవుతుంది..

**- ఎల్ఆర్ఎస్ పై మున్సిపల్ కార్యాలయం ఎదుట బి అర్ ఎస్ నిర్వహించిన ధర్నాలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ ను ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని , 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయవద్దని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది ఎల్ఆర్ఎస్ బాధితులు ఉన్నారని వారిపై 25 వేల కోట్ల రూపాయల భారం పడుతుందన్నారు. ఒక సూర్యాపేట లోనే 30 వేల మంది వరకు ఉన్నారని ఇన్నాన్ని ప్రజలపై వేయవద్దన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ఉచితంగా ఇస్తామనడంతో పాటు ఏకంగా కోర్టుకు వెళ్లారన్నారు. నాడు మా ప్రభుత్వం లో తప్పు అయినది నేడు వారి ప్రభుత్వంలో రైట్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతుబంధు 16,000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక 16 వేల మాట దేవుడెరుగు ఇచ్చే రైతుబంధు కొద్దిమందికే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రుణమాఫీ వుసే లేదని, 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ అబ్దిదారులు కోటి 20 లక్షల మంది ఉంటే 30 లక్షల మందికి మాత్రమే వర్తింప చేశారన్నారు. అధికారంలోకి రావడానికి అనేక మోసపూరిత మాటలు చెప్పిన కాంగ్రెస్ నేడు ప్రజలపై అదనపు బారాలు మోపేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు గ్రహిస్తున్నారని మా దేవుడు కేసీఆర్ ఎక్కడున్నాడని దేవులాడుతున్నారన్నారు. కెసిఆర్ ఇచ్చిన 24 గంటల ఉచిత విద్యుత్, కల్యాణ లక్ష్మి, పెన్షన్లు వంటి అనేక పథకాలను గుర్తుచేసుకొని బాధపడుతున్నారన్నారు. కాలేశ్వరాన్ని కూల్చేందుకు కెసిఆర్ కు చెడ్డ పేరు తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని గత నాలుగేళ్లుగా రెండున్నర లక్షల ఎకరాలకు సాగు నిరంధించిన కాలేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు ఎందుకు పనికి రావడం లేదన్నారు. వేలకోట్లతో కాలేశ్వరానికి అనుబంధంగా అనేక ప్రాజెక్టులు చేపట్టి రెండు పంటలకు నిరంధించామని 86 పిల్లర్లలో రెండు పిల్లర్లు కుంగితే బాగు చేసి నీళ్ళు ఇవ్వకుండా రైతుల పంటలు ఎండబెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. కెసిఆర్, టిఆర్ఎస్ పై కోపం ఉంటే మేము తలపడుతాం కానీ రైతులను ఇబ్బంది పెట్టవద్దని కాలేశ్వరం మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలపై పదేళ్లుగా మోడీని నిలదీసి పోరాటం చేశామని అయినప్పటికీ ఒక్క రూపాయి కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు అన్యాయం చేసిన నరేంద్ర మోడీని పట్టుకొని బడే బాయ్ అంటూ దొంగలు దొంగలు కలసి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని అన్నారు . గత పదిహేనులుగా సూర్యాపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిని ఎంతో విశ్వాసంతో ప్రజలు గెలిపించుకున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు బిఆర్ఎస్ సిద్ధంగా ఉందని ఎల్ ఆర్ ఎస్ ను ప్రజలకు ఉచితంగా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు పట్టణ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న టీఆర్ఎస్ కార్పొరేటర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి కుమార్ జోషి నేడు స్థానిక ఎమ్మెల్యే అటవీ పర్యాటక,దేవాదాయ శాఖ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిదర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ప్రజా పాలన బడుగు బలహీన,పేద,అన్ని వర్గాలకు సంక్షేమం క్షేత్ర స్థాయి లో ప్రజల కోసం నిరంతరం ఆలోచిస్తున్న విధానం స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ప్రజలతో మమేకం ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషి నచ్చి డివిజన్ ప్రజల అభిమానుల ప్రోద్బలం డివిజన్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్టు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయాలు అనుసరిస్తూ పార్టీ అబివృద్ధికి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

# క్యాంపు ప్రధాన రహదారిపై వీధి లైట్లు ఏర్పాటు చేయాలి


**వేములపల్లిఅక్షితప్రతినిధి:**

వేములపల్లి మండలకేంద్రంలోని ఎన్ ఎస్ పి క్యాంపు ప్రధాన రహదారి పై వీధిలైట్లను బుగ్గబావిగూడెంలో రహదారి వెంటనే మురుగు నీటి మల్లింపు కాల్వ ను ఏర్పాటు చేయాలని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పాదూరి గోవర్ధనిశశిధర్ రెడ్డి, స్థానిక ఎంపిటిసి చలబట్ల చైతన్యప్రణీత్ రెడ్డి లు బుధవారం మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ వేములపల్లి నుంచి క్యాంపు కు వెళ్లే వాహనదారులు, ప్రజలు రాత్రి సమయంలో దారి కనిపించక ప్రమాదలకు గురవుతూ ప్రాణాలను కోల్పోతున్నరన్నారు. బుగ్గబావి గూడెంలో డ్రైనేజి లేకపోవడంతో మురుగునీరు రహదారిపై ప్రవ హించి వాహనదారులు ప్రమాదలకు గురవుతున్నర న్నారు.

# చిన్న జీయర్ స్వామికి పాదాభివందనం చేసిన మిరియాల అమ్మదాస్

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన చిన్న జీయర్ స్వామిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లేపల్లి వాస్తవ్యులు మిరియాల అమ్మదాస్ కలిసి పాదాభివందనాలు చేశారు. ఈ సందర్బంగా అమ్మదాస్ మాట్లాడుతూ కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని భువనగిరికి దర్శనార్థమై నిర్మించినటువంటి మానేపల్లి జ్యువెలర్స్ వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు కలియుగ దైవం మాన భువనగిరి ప్రాంతంలో ప్రజలూ అందరు బాగుండాలి అందులో ధర్మం, సత్యం, న్యా యం ఉండాలని, ప్రజలందరూ భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసినటువంటి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.



# ధరణి సమస్యలకు చెక్

## కలెక్టర్ హరి చందన









**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆన్లైన్ ద్వారా "రైతు నేస్తం " వీడియో కాన్ఫెరెన్స్ విధానాన్ని ప్రారంభించగా, తిప్పర్తి రైతు వేదికలో ఈ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం వచ్చిన జిల్లా కలెక్టర్ ముందుగా తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి వెబ్ సైట్లో ని దరఖాస్తులు, ఫైళ్ళ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ధరణిలో ఉన్న వివిధ రకాల మాడ్యూల్స్ పై వచ్చిన దరఖాస్తుల పై ఆరా తీశారు. భూముల సర్వే ,కోర్ట్ కేసులు తదితర అంశాలను తహసీల్దార్ స్వప్న ద్వారా అడిగి తెలుసుకున్నారు. మండల తహసిల్దార్ తో పాటు, డిప్యూటీ తహసీల్దార్, సర్వేయర్ లకు పలు సూచనలు చేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో సైదు బాయి గూడెం కి చెందిన దివ్యాంగురాలు జక్కా లక్ష్మి తనకు రేషన్ కార్డు కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ఇవ్వగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. రేషన్ కార్డుతో పాటు ఉపాధి చేసుకునేందుకు ముం దుకు వస్తే అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు . రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ రవి, తిప్పర్తి తహసిల్దార్ స్వప్న, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మోత్కూరు మున్సిపల్ ఛైర్మన్‌ను అభినందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

మానేపల్లి హిల్స్ లో నిర్మించిన వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని.. భువనగిరి బైపాస్ లోని న్యూవివేర హొటల్ లో ఇటీవల ఎన్నికైన మోత్కుర్ మున్సిపల్ ఛైర్మన్ గుర్రం కవితా లక్ష్మీ నర్సింహారెడ్డి, మరియు ఇతర కౌన్సిలర్లు కలిసారు. తనను కలిసిన ఛైర్మన్ మరియు ఇతర పాలకమండలిని మంత్రి అభినందిం చారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తన సహాయ సహ కారాలు ఎల్లప్పుడు ఉంటాయని భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కష్టపడి పనిచేయాలని. రాజకీయ ప్రయాణంలో అంతి మ ఫలితం ప్రజల హృదయాల్లో నిలిచిపోవడమేనని. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజాశ్రేయస్సు కోసం వినియోగించాలని ఛైర్మన్ కు సూచించారు. రానున్నది ఎన్నికల సమయమని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీని వారికి చేరువ చేయాలని మార్గనిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అందెం సంజీవరెడ్డితో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

